ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★★ Telephone 4343

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
	రూ.	రూ.
ఒక నెలకు	3-75	5-00
మూడు నెలలకు	11-25	15-00
ఆరు నెలలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

పత్రికాలేఖన పేనేజరు,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

12153

సంపుటి 11 :: సంచిక 126 | విజయవాడ, నవంబరు 8, 1970 ఆదివారం | 8 పేజీలు :: 15 పైసలు

ఆహార ధాన్యాల కొనుగోలుపట్ల కేంద్ర వాణిజ్య సంస్థ వైఖరి

ఎసేట్ల రద్దుచట్టం సవరణకు ఆర్డినెన్స్

—ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌చే జారీ

హైదరాబాద్, నవంబర్ 7—

ఎసేట్ల రద్దు చట్టం సవరణకు రాష్ట్ర గవర్నర్ శ్రీ కందూభాయ్ దేశాయి ఒక ఆర్డినెన్స్ జారీచేశారు.

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) ఎస్టేట్స్ (రద్దు లేదా రద్దుగా మార్పు) సవరణ ఆర్డినెన్స్ 1970 అనబడే ఈ ఆర్డినెన్స్ ఒక నోటిఫైడ్ ఎస్టేటును రెండు లేదా అంతకంటె ఎక్కువ ఎస్టేట్స్‌గా విభజించడానికి ప్రభుత్వానికి అధికారం మిస్తుంది.

ఎసెస్మెంట్ నోటిఫికేషన్ పరిధంగా ఎస్టేటు దాదులకు తప్ప తక్కుండకాని తెల్లించు రద్దుకు కూడా ఇది అవకాశం కల్పిస్తుంది.

ఈమేరకు అసెంబ్లీలో గతసమావేశంలో ఒక బిల్లు ప్రతిపాదించారు అయితే వ్యవధి కొరవడినందున తర్వాత అరగలేదు. ఈ లోగా ఈ బిల్లువల్ల నష్టపోయేవారు తమకు అనుకూలంగా ఒక కోర్టు తీర్పువుసంపాదించారు. ఈ తీర్పువల్ల ప్రభుత్వం అసెంబ్లీ ఉద్దేశించిన దానికంటె ఎక్కువ మొత్తం చెల్లించవలసిన అవసరం ప్రభుత్వానికి వుండదు.

ఇప్పటికే చేసిన శాసనాత్మక చెల్లింపులు చిన్న ఎసేట్సు యజమానులు ఎక్కువ నష్టపోవడం పొందకూడదు. పరిధంగా రెవిన్యూడివిజన్ ఉద్దేశించిన దానికంటె ఎక్కువ మొత్తం చెల్లించవలసిన అవసరం ప్రభుత్వానికి వుండదు.

(మిగతా 7వ పేజీలో

నవంబర్ 26 వ తేదీ అసెంబ్లీ సమావేశం

హైదరాబాద్ నవంబరు 7 — ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నవంబర్ 26 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు అయిదవ సమావేశాలను ప్రారంభించాలని గవర్నరు ఆదేశించారు.

ఈ మేరకు అసెంబ్లీ సభ్యులందరకు సమాచారం పంపారు.

ఉత్పత్తి దారులకు హానికరమని రెవిన్యూమంత్రి తిమ్మారెడ్డి నిశిత విమర్శ

మిండేతో అన్ని సమస్యలను చర్చించగలమని వివరణ

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, నవంబర్ 7—

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తప్పు చిత్తంవచ్చినట్టుగా వ్యవహరించి ప్రజలను కడకు కష్టాలపాలు చేస్తున్నాయని రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి నేడు తీవ్రంగా విమర్శించారు

ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ప్రతిపాదించే నిమిత్తం ప్రజాప్రతినిధుల్ని ఆహ్వానించి తేవాలని కూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ఖండిపారి ఎండదారి ఉత్పత్తి దారులు రాష్ట్ర సంఘం వార్షిక సమావేశంలో మాట్లాడుతూ అయన అలా అన్నారు

సమావేశానికి రాష్ట్ర అటవీ శాఖమంత్రి శ్రీ నాగి సూర్యనారాయణరాజు అధ్యక్షత వహించారు

ఇటీవల పరిణామాలు గమనిస్తే కొంతకాలం క్రిందట ఉన్న సంక్షోభానికి ఉదాహరణ విస్తూ చెరకు విషయంలో ప్రభుత్వ ప్రతిపత్తి పేర్కొన్నారు.

ఇన్నాళ్లకొంది చెరకు పండించి పొగ వకాలంలో చాలామంది రైతులు కొనుగోలు చేయనందువల్ల ఎందుకూకాకుండా ఎండిపోయి వంటచెరుకుగా మారిన సంగతిని రెవిన్యూ మంత్రి ఉదాహరించారు.

మొలపెసలు మార్కెట్‌లో గల ధర కన్న ప్రభుత్వం నిర్ణయించిన ధర తక్కువగా వున్నదని పరిణామ మనరాష్ట్రంకన్న పొరుగు రాష్ట్రానికి లాభం కలుగుతున్నదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

నిజమైన దేశభక్తులు

"ప్రభుత్వంలోని లోపాలను బయటపెట్టే వారిని దేశద్రోహులని పిలుస్తాను గాని, వారికి బాగాను పిలువను దేశభక్తులని అనను" అని అయన ఆవేశపడిందారు

"అవకాశం దొరికితే ఎవరైనా మంత్రి లేదా కాసవధ్యుడు కావచ్చు. అలాగే ఐ ఎ ఎస్, ఐ పి ఎస్ అధికారులు కావచ్చును.

"కాలిఫోర్నియా రెవిన్యూ సెక్రటరీ కాలిని వ్యక్తిగతంగా వెళ్ళి పరిశీలించి వ్రాయాలిగినాడు తనకు తెలుసు. అలాగే నిజాయితీ స్వర్గరిగా కూడా ఎన్నికకాలేని వ్యక్తిని ఐ ఎస్ అధికారి అయిన ఉంటాం కూడా తెలుసు.

"తాము చెయ్యలేదు పని గురించి ఎదుటి తెలియని కాసవధ్యుడు. మంత్రులు అధికారులు పుస్తకాలని కూడా నాకు తెలుసు

"మంత్రులుగా పైకెదిగిన వారంతా పెద్ద పదవిని దాచ్చగా వున్నారు కనుక. మంత్రులుగా అధికారంలో వెలగాలన్న కాంక్షతోనే కొందరు మంత్రులు సంతకం పెడతారు

"ఇందువలనే ప్రభుత్వంలో జరుగుతున్న ఈ సంగతులను తెలిసినవారు వీటిని విహరంగువరి ప్రజాభిప్రాయాన్ని అందుకు వ్యతిరేకంగా సేకరించాలని కొరుకున్నారు.

ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ వైఖరి

"రైతులకు నష్టదాయకంగా ఆహార ధాన్యాలకు కొనుగోలుపరుచుకుండా ఒక రకమైన నిర్ణయం ప్రదర్శిస్తున్న రాష్ట్రీయ ఆహార ధాన్యాల కొనుగోలు సంస్థను ఇంతకాలంగా ఎదురు వంటరిగా నేనే విమర్శిస్తున్నాను.

"ఇప్పుడు ఆ సంస్థను శ్రీ బ్రహ్మానందరెడ్డికూడా విమర్శిస్తున్నారు.

"లాభదృష్టితోనే వ్యాపారంచేసే విరక్తుడైన వ్యాపారస్థునివలె ఈ ఆహార ధాన్యాల కొనుగోలు సంస్థ వ్యవహరిస్తున్నది" అని రెవిన్యూమంత్రి ఆరోపించారు.

(మిగతా 7 వ పేజీలో)

తెలంగాణా ఫ్రంట్ నుంచి కొండాలక్ష్మణ్ రాజీనామా

సిద్దిపేట ఉప ఎన్నికలో ప్రజాసమితి అభ్యర్థి ఓడిపోవడం అవసరమని ప్రకటన

తెలంగాణా ఉద్యమంలో సీనియర్ నాయకుల మధ్య సమైక్యాన్ని సాధించడంలో ఫ్రంట్ విఫలమైనదని విమర్శ

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, నవంబర్ 7—

తెలంగాణా ఉద్యమంలో సీనియర్ నాయకులమధ్య సమైక్యతను సాధించడంలో ఫ్రంట్ విఫలమైందని పేర్కొంటూ తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్‌నుంచి శ్రీ కొండా లక్ష్మణ్ రాజీనామా చేశారు.

అయన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ సిద్దిపేట ఉప ఎన్నికలో ప్రజాసమితి అభ్యర్థి ఓడిపోవాలని తాను అభిలషిస్తున్నట్లు తెలియజేశారు

ప్రజాసమితి అభ్యర్థి ఓటమి మాత్రమే ప్రత్యేక రాష్ట్రం కోరేవారి మధ్య సమైక్యతను తొడ్పడగలదని అయనన్నారు

తెలంగాణా ఉద్యమానికి ప్రజాసమితి నాయకత్వం ప్రతిమ శక్తివంతమైన తెలంగాణా ఉద్యమం శేషమున్న దృష్ట్యా ఎంతగానైనా నాయకత్వం ఓడిపోవడం అవసరమని అన్నారు.

సిద్దిపేటలో కమ్యూనిస్టు అభ్యర్థి గెలిచినా అధికార కాంగ్రెసు గెలిచినా తాను బాధపడబోనని అయన చెప్పారు. సిద్దిపేటలో ప్రత్యేక తెలంగాణా ఓటర్లు అత్యధికంగానైనా వుండాలి లేదా కొత్త కాంగ్రెసు కమ్యూనిస్టు అభ్యర్థులకు ఓటు చేయాలని శ్రీ లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు.

కొంతమంది స్వార్థపరుల జేబు సంస్థగా ప్రజాసమితి మారినదని. అది ప్రస్తుతం ప్రత్యేక రాష్ట్రం ఆందోళనకు పెద్ద అంతరాయంగా వున్నదని శ్రీ లక్ష్మణ్ అన్నారు.

రాయపూర్‌లో కర్ఫ్యూ విధింపు

విద్యార్థుల అల్లర్లకు తలనొప్పి ఫలితంగా

రాయపూర్, నవంబరు 7— విద్యార్థులను దిక్కరించి నేటి ఉదయం విద్యార్థుల ఆధ్వర్యం పూరిత ప్రదర్శనలను తలపెడితే రాయపూర్ పట్టణంలో నేటి ఉదయం 0-30 గంటల నుంచి 24 గంటలపాటు కర్ఫ్యూను విధించారు

గత నెల నుంచి ఈ పట్టణంలో 144 సెక్షన్ క్రింద ఆంక్షలు అమలులో వున్నాయి

రాయపూర్ నుంచి అవార్డు తులసి వెళ్ళిపోవాలని, అక్టోబరు 27 వ తేదీన కళాశాల విద్యార్థులను కొట్టడంలో పాల్గొన్న తెలంగాణ్ జైసీ నాయకులను అరెస్టుచేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

చేయదుపడుతూ రాష్ట్ర వివిధ సంఘటనలు జరుగుతున్నాయని, గత మూడు నెలలుగా అవార్డు తులసి వ్రాసిన "అగ్ని పుష్ప" గ్రంథం నిషేధించినప్పటినుంచి పట్టణంలో జరిగిన ప్రదర్శనలవల్ల పెద్దఎత్తున గాయపడ్డారని ఎస్ పి శ్రీ త్రిపాఠీ తెలియజేశారు.

నేటి అల్లర్ల సందర్భంగా 80 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పరిస్థితి అదుపులో వుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

అవార్డు తులసి ప్రస్తుతం రాయ్‌పూర్‌లో వుంటున్నారు. వచ్చే 14 వ తేదీన అయన ఇక్కడినుంచి వెళ్ళిపోతారు.

పాజీ సంస్థానాధీశుల కేసు విచారణ వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 7— మాజీ సంస్థానాధీశులపై కేసు విచారణను నుపసంహరించుకోవటం కన్న నవంబర్ 19 వ తేదీకి వాయిదా పడింది

సర్వీసు మా లక్ష్యంగా మేము ఎక్కడికైనా వెళ్లగలము....

అందువల్ల మేము

"రెజరరీ బ్రాంచి"ని

కాకినాడలను తూర్పు గోదావరి జిల్లా

మరియు

సబ్ ఆఫీసులను దిగువచోట్ల

9-11-1970 తేదీన ప్రారంభించుచున్నాము.

మక్కువ
కోటబొమ్మాళి
కవిటి
దాసన
టెక్కలి
శ్రీకాకుళం జిల్లా
మైదుకూరు
చిన్నమండెం
కొండాపురం
కడపు జిల్లా

కోటనందూరు
ముక్తేశ్వరం
తూర్పు గోదావరి జిల్లా
దాచేపల్లి
గుంటూరు జిల్లా
అరకులోయ
విశాఖపట్టణం జిల్లా

మరియు

11-11-1970 తేదీన

కొరెంపూడిలో (గుంటూరుజిల్లా)

ప్రారంభించుచున్నాము

కె. డి. కౌండిల్య,
సెక్రటరీ & మేనేజర్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హైదరాబాద్ సర్కిల్

సేవనిమిత్తం స్టేట్ బ్యాంక్

'కేరళలో రోజురోజుకు పరిస్థితులు అధ్వాన్నం'

కొత్త కాంగ్రెస్ "రాజకీయ పక్షమార్గం" ఇందుకు కారణమని పాత కాంగ్రెస్ నిశిత విమర్శ

తిరువనంతపురం, నవంబర్ 7— ప్రజలు అశించినదానికి విరుద్ధంగా కేరళలో శాంతి భద్రతల పరిస్థితి రోజురోజుకు క్షీణించుచున్నదని రాష్ట్ర ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె అంకరనారాయణన్ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో వెల్లడించారు

కొత్త కాంగ్రెస్ అనుసరిస్తున్న రాజకీయపక్షమార్గాల (పొలిటికల్ హెడ్ కింగ్) వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని అయన విమర్శించారు

ప్రస్తుతపు మినీ-ప్రంట్ మంత్రివర్గంలో చేరకుండానే రాష్ట్ర ప్రభుత్వంపై తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని కొత్త కాంగ్రెస్ చూస్తున్నదని శ్రీ అంకరనారాయణన్ అన్నారు.

ఈనాడు మంత్రులను తమ పదవులన్నవి గాని లేదా ముఖ్యమంత్రిని తన మంత్రివర్గంపై గాని, నమ్మకం లేదని, హోం మంత్రి పదవిని కూడా కొత్త కాంగ్రెస్ తన "సొత్తు" అని అనుకుని పేర్కొన్నారు.

మార్క్సిస్టు మంత్రివర్గం గతంలో చేసిన తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుంటున్నట్లు విశ్వాసంతో ప్రజలు ఎదురు చూస్తుండగా ప్రస్తుతపు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం ఆరేడు అయినా అన్నారు. కాని ఇప్పుడు పరిస్థితులు రోజురోజుకు అధ్వాన్నమవుతున్నట్లు తాను అన్నారు.

కొత్త కాంగ్రెస్ పనితీరులో కొన్నివి పండిన పడిపోతున్నవి. దాని దుష్ప్రభావాలు మంచి ప్రభుత్వం బయటపడుతున్నవి అని తాను అన్నారు "మంచి పాలన అందించగల రాష్ట్ర ప్రభుత్వం అధ్వాన్నంగా పరిణమించిన అన్నారు.

రామచంద్రపురం ఉప ఎన్నిక

అధికార కాంగ్రెస్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయేందుకోసం

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి,

హైదరాబాద్, నవంబరు 7— తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి జరగనున్న ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మల్లిపూడి రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించవచ్చు.

ఈ ఉప ఎన్నికలో ఎంతమంది పోటీ చేస్తున్నా అందరి నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు శ్రీ సంజీవరావు మాజీ మంత్రి శ్రీ వెంకటరమణ తెలియజేశారు.

పోలీసు ఉద్యోగికి కత్తిపోటు

కరీంనగర్, నవంబరు 7— నేడు ఉదయం [illegible]



త్వరలో విడుదల
రెండు కుటుంబాల కథ
తప్పక చూడండి
మానాన్న-మామేనత్తకి అన్యాయం చేశాడు! నేను-ఆ మేనత్తకూతుర్ని పెళ్ళాడి-మానాన్నకి బుద్ధి చెప్పా! తప్పా?



కడుపుబ్బనవ్వించే కమనీయ వర్ణచిత్రం!

1970 నవంబర్ 8 ఆదివారం
శ్రీ సాధారణనామసంవత్సర కార్తీక శుద్ధ దశమి
దశమి: రా॥ 12-57 శతభిషం: రా॥ 8-43
శే. వర్జ్యం: ఉ॥ 6-30 వరకు
వర్జ్యం రా॥ 2-40 మంచి 4-09 వరకు

1970 నవంబర్ 9 సోమవారం
శ్రీ సాధారణనామ సంవత్సర కార్తీక శుద్ధ ఏకాదశి
ఏకాదశి: రా॥ 10-50 పూర్వాభాద రా॥ 7-00
వర్జ్యం తే॥ 5-53 మంచి 6-22 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమాజ్యోతిర్గమయ"

బీహార్‌లో అస్థిరత

"దిన దిన గండం నూరేళ్లాయుస్సు" అన్న పద్ధతిలో బీహార్ మంత్రివర్గం నడుస్తున్నది. శ్రీ దరోగాప్రసాద్ రాయ్ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన తర్వాత ఆయన ఎన్నిపార్లు ఎన్ని గండాలను దాటుకుంటూ వచ్చారో లెక్కలేదు.

ఎనిమిది పార్టీల కలయికతో ఏర్పడిన బీహార్ మంత్రివర్గానికి 35 అంశాల కనీసపు సమష్టి కార్యక్రమం ఒకటి లేకపోలేదు కాని, ఈ కార్యక్రమమే కాదు, అసలు ఏ పరిపాలనా కార్యక్రమమైనా బీహార్‌లో అమలు జరుగుతున్నదా, లేక దిన దిన గండాలనుంచి బయటపడే మార్గాలను అన్వేషించడంతోనే మంత్రివర్గానికి, ముఖ్యమంత్రికి సరిపోతున్నదా అని సందేహం కలగక మానదు.

ఇప్పటివరకు ఎదురైన గండా లన్నిటి నుంచి బయటపడినట్టుగానే ఈసారి గండం నుంచి కూడా తప్పించుకోగలనని ముఖ్యమంత్రి శ్రీ రాయ్ ధీమాగా వున్నారు. కాని, అది అంత సులభంగా కనిపించడం లేదు.

మిశ్రమ మంత్రివర్గానికి చెందిన అయిదు పార్టీలు మినీఫ్రంట్‌గా ఏర్పడి శ్రీ రాయ్‌కి ఒక ప్రక్కనుంచి చికాకు కలిగిస్తుండగా, మరొక ప్రక్క ఆయన పార్టీయైన అధికార కాంగ్రెసులోని అసమ్మతివర్గంనుంచే ప్రమాదం ఎదురవుతున్నది. శ్రీ రాయ్‌ను ముఖ్యమంత్రి పదవినుంచి తొలగించి తీరవలసిందే నని అసమ్మతివరం పట్టు పట్టింది. ప్రదానితో, శ్రీ జగ్జీవన్‌రామ్‌తో చర్చల తర్వాత కూడా పరిస్థితి మారలేదు. శ్రీ రాయ్‌ను తొలగించి, మరొకరిని ముఖ్యమంత్రిగా ఎన్నుకొనడం మిషమా ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారం శేదని వీరు తిరిగి విన్న వస్తున్నారు. కేంద్ర పెత్తన్దేదర్ పార్టీలో శ్రీ రాయ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్ట నివ్వాలని వీరు కోరుతున్నారు.

శ్రీ రాయ్‌ను తప్పకోవలసిందిగా ఆదేశించడమా. ఆయనే కొనసాగనివ్వడమా అన్నది అధికార కాంగ్రెసు కేంద్ర నాయకత్వాన్ని ఇప్పుడు ఎదుర్కొంటున్న సమస్య. శ్రీ రాయ్‌ను తొలగించకపోతే అధికార కాంగ్రెసులోని అసమ్మతివర్గం తానే వైదొలగవచ్చు పోనీ శ్రీ రాయ్‌ని తొలగిస్తే ఆయన స్థానంలో ఎవరిని నియమించడం అన్నది తిరిగి సమస్య కాక తప్పదు. అది పరిస్థితిని మరింత క్లిష్టం చేయవచ్చు.

తన పదవికి ముప్పు రలిగినప్పుడు ఏ ముఖ్యమంత్రి చేసే పని అయినా ఒకటే: అది మంత్రుల సంఖ్యను పెంచడం. బీహార్ ముఖ్యమంత్రి కూడా ఇప్పుడు ఇదేపని చేసి గండం గడవడానికి యత్నించవచ్చునని తెలుస్తున్నది. కాని, దీనివల్ల కూడా పబ్బం గడుస్తుందని తోచదు ఎవరికి మంత్రి పదవు లిచ్చినా మిగిలినవారికి అసంతృప్తి రలగవచ్చు అంతేకాక, మిశ్రమ మంత్రివర్గానికి చెందిన ఇతర పక్షాలు తమ మంత్రుల సంఖ్యను కూడా పెంచాలని ఒత్తిడి పెట్టవచ్చు అందరిని సంతృప్తిపరచడం ఏ ముఖ్యమంత్రికి సాధ్యం కాదు కదా! పైగా బీహార్ మంత్రివర్గంలో సభ్యుల సంఖ్య ఇప్పటికే ఆ రాష్ట్రానికి అనవసరమైనంతగా పెరిగి వున్నది.

బీహార్ రాజకీయాలు 1967 నుంచి ఎప్పుడూ అస్థిరంగానే వుంటున్నవి. ఇంత అస్థిరమైన రాష్ట్రం ఇండియాలోనే లేదు. పైగా బీహార్‌లో అస్థిరతకు కారణ మవుతున్న పరిస్థితులను పోలినవి మరి ఏ రాష్ట్రంలోను లేవని చిన్న గవర్నరు శ్రీ రామనుంగో తమ దాఖలు పెట్టినట్లు ఆ పరిస్థితులను అదుపు చేయాలని ప్రయత్నించారు గాని, వారిని ఉపేక్షించడం కష్టం కాదు బీహార్ రాజకీయాలు పూర్తిగా అవినీతి పూరితమైనట్టివి అస్థిరతకు ఇది ఒక కారణం. రెండవది కులతత్వ దురభిమానం బీహార్ రాజకీయాలు కులం ప్రాతిపదికపై ప్రాతిపదికపై ఆధారపడినట్టివి. ఇందువల్ల కూడా ఏ మంత్రివర్గం అక్కడ ఎక్కువ కాలం నిలవలేక పోతున్నది.

ప్రస్తుతపు మంత్రివర్గం పడిపోవడం, ప్రస్తుతపు ఫ్రంట్ విచ్ఛిన్నం కావడం జరిగితే దాని స్థానాన్ని ఆక్రమించి రాష్ట్రానికి సుస్థిర మంత్రివర్గాన్ని సమకూర్చగల మరొక పార్టీ గాని, పార్టీల కలయికగాని లేదు: ఇప్పటిలో అది సంభవమని కూడా తోచదు. కనుక, శ్రీ రాయ్ మంత్రివర్గం పడిపోయిన పక్షంలో తిరిగి మధ్యంతరంఎన్నికలు జరపడంవల్ల కూడా ప్రయోజనం లేకపోవచ్చు. రాష్ట్రపతి పాలనే తప్పనిసరి కావచ్చు బీహార్‌లో అధికార కాంగ్రెసు నాయకత్వాన ప్రభుత్వంలేని పక్షంలో — రానున్న జనరల్ ఎన్నికల దృష్ట్యా — రాష్ట్రపతి పాలన వుండడమే తనకు ప్రయోజనకరం కనుక, కేంద్రం కూడా ఇంతే చేయవచ్చు

చైనాపట్ల ఇండియా శత్రువైఖరి

కొనసాగుతున్నట్టు ఆరోపణ

హాంకాంగ్, నవంబరు 7— చైనా పట్ల అనుసరిస్తున్న శత్రువైఖరిని ఇండియా ఎంతమాత్రం మార్చుకొనలేదని విన్న పీకింగ్ ఆరోపించింది.

చైనాతో స్నేహపూర్వక సంబంధాలు కలిగివుండాలని ఇండియా పదేపదే చెబుతూ చైనా వ్యతిరేక కార్యకలాపాలలో ఇండియా పాల్గొంటున్నదని నవ చైనా వార్తా సంస్థ ఆరోపించింది.

ఇండియాతో సంబంధాలను మెరుగు పరచుకోవాలని చైనా ప్రయత్నిస్తున్నట్టు న్యూఢిల్లీ నుంచి వస్తున్న వార్తలు పెల్లడిస్తున్న సందర్భంలో పీకింగ్ విన్న తిరిగి ఇండియాపై తీవ్రమైన ఆరోపణ చేసింది.

టిబెట్ ప్రదాసితులు "దేశద్రోహకర నేరాలు" జరపడాన్ని ఇండియా ప్రోత్సహిస్తున్నదని, చైనావ్యతిరేకుల ప్రచారాలను సమర్థిస్తున్నదని న్యూఢిల్లీ అధికారులతో పొత్తుకు జరుగుతున్న ప్రయత్నాలను బలపరుస్తున్నదని నవచైనా వార్తాసంస్థ ఆరోపించింది.

న్యూఢిల్లీలో ఇటీవల తైవాన్ ఇండియా మైత్రి వారోత్సవం జరుపడాన్ని ఈ సందర్భంలో నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది. తైవాన్‌తో దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకొనాలని 150 మంది పార్లమెంటు సభ్యులు సంయుక్త ప్రకటన చేయడం, టిబెట్‌కు స్వాతంత్ర్యం ఇవ్వాలని ధర్మశాలలో జరిగిన టిబెటన్ యువజనుల సమావేశంలో తీర్మానం చేయడం మున్నగు చర్యలు చైనా వ్యతిరేకమైనవిగా నవచైనా వార్తాసంస్థ పేర్కొన్నది.

"జాతి సంక్షేమానికి ప్రతి వ్యక్తి పొదుపు చేయాలి"

గుంటూరు సభలో శ్రీ రామారావు సూచన

గుంటూరు, నవంబరు 7— జాతీయ పొదుపు ఉద్యమ ఎజెండ్యాల సందర్భంగా గుంటూరుజిల్లా ప్రజలు 20 లక్షల రూపాయలు పెట్టుబడి పెటినందుకు సుప్రసిద్ధ తెలుగు సినీనటుడు జాతీయ పొదుపు ఉద్యమ రాష్ట్ర సలహా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్. టి రామారావు జిల్లా ప్రజలను అభినందించారు

దేశంలో జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రజలు పొదుపుచేయడం అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రతి కార్మికుడు, కూలి, విద్యార్థి పొదుపుచేయాలని ప్రతివాడు జాతి క్షేమం కొరకు త్యాగం చేయాలని ఆయన సూచించారు

సభకు అధ్యక్షత వహించిన హోంశాఖ మంత్రి శ్రీ భగవంతరావు ప్రతి వ్యక్తి పొదుపుచేయాలని కోరారు

ఇది అరుదు మాసాలలో దేశంలో జాతీయ పొదుపు భాగాలో ఒక కోటి 50 లక్షల రూపాయలను దేశానికి గుంటూరు జిల్లా అందించిందని శ్రీ ఎం. వెంకటరత్నం తెలియజేశారు

జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ ఎం. నాగేశ్వరరావు స్థానిక ఎం. ఎల్. ఎ. శ్రీ పి. హెచ్ హనుమంతయ్య జాతీయ పొదుపు శాఖ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ కె. నరసింహన్ సభలో ప్రసంగించారు

శంభు మహారాజ్‌కు ఢిల్లీలో అంత్యక్రియలు

న్యూఢిల్లీ, నవంబరు 7— శంభు మహారాజ్ లౌకికకార్యానికి మొన్న ఇక్కడ యమునానదీ తీరంలో దహన సంస్కారాలు జరిగాయి.

పాత కాంగ్రెసుపై ఆధారరహితంగా శ్రీ బ్రహ్మానందరెడ్డి విమర్శలు

శ్రీ సంజీవరెడ్డి నిర్దిష్టమైన ఆరోపణలు చేయగా ముఖ్యమంత్రి మిన్నకున్నారని శ్రీ కొండయ్య వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెనాలి, నవంబరు 7— విశాఖపట్టణంలో ప్రతిపక్ష కాంగ్రెసు రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన విమర్శలు సత్యదూరమైనవని, అయితే బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వానికి చెందిన నిర్దిష్టమైన, మర్మంలేని సత్యాలను పాత కాంగ్రెసు నాయకులు బయట పెట్టారని రాష్ట్ర ప్రతిపక్ష కాంగ్రెసు కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య అన్నారు.

శ్రీ సంజీవరెడ్డితో కలిసి కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఏర్పాటించిన అనంతరం విన్న ఇక్కడ విలేకరులతో ఆయన అలా అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన పైన, అనుసరిస్తున్న అవినీతికర విధానాలపైన హైకోర్టు ఎన్నిసార్లు వ్యాఖ్యానాలు చేసినా శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా చేయడం లేదని; రెవిన్యూ మంత్రి ఎడుపుల పంచిటి వ్యవహారంలో అవకతవకగా వ్యవహరించడం, ఎలిక్ అకౌంట్స్ కమిటి కూడా కుటుంబకోణంపై పెక్కు విమర్శలు చేసిందని కూడా శ్రీ కొండయ్య పేర్కొన్నారు.

తుంగభద్రకోణంలో ప్రాతిపదిక మంత్రి ఇంకా మంత్రివర్గంలో వుండడం దురదృష్టకరమని శ్రీ సంజీవరెడ్డి వ్యాఖ్యానించినట్టు వార్త ప్రధాన కార్యదర్శి వివరించారు.

అధికార కాంగ్రెసు పార్టీ నిధికోసం పర్మిట్లు ఇచ్చి మంత్రులు డబ్బు తీసుకొంటున్నట్టు శ్రీ సంజీవరెడ్డి ఆరోపించారు.

ధాన్యం కొత్త స్టాకు మార్కెట్టులోకి వస్తూండగా పాత నిలువను కొనడానికి ఎవరు సిద్ధంగా లేరన్నవంగత తెలిపిందేనని, ఎవి యోగదాదులు ఎక్కువ దురుకు ధాన్యం కొంటూ వుండగా ప్రభుత్వం తక్కువ రేటును ప్రకటించిందని, ధాన్యం అమ్మిన రైతుకు డబ్బు చేతికి అందడంలేదని. ఇన్ని ఆరోపణలను శ్రీ సంజీవరెడ్డి చేసినా ముఖ్యమంత్రి సమాధానం చెప్పలేక పోయారని శ్రీ కొండయ్య వ్యాఖ్యానించారు.

తన నిర్యాణంలో శ్రీ సంజీవరెడ్డి చేసిన ఆరోపణలలో పేటికీ ముఖ్యమంత్రి సమాధానం చెప్పలేదని ప్రతిపక్ష కాంగ్రెసు రాష్ట్ర నాయకులు సమర్థించారు

కాంగ్రెసు పార్టీని చీల్చి కమ్యూనిస్టుల సహకారంతో అధికారకాంగ్రెసు ప్రభుత్వాన్ని పడుపుతున్న సంగతి కూడా అందరికి తెలిసిందేనని, సంజీవరెడ్డి ఇంత స్పష్టంగా చేసిన ఆరోపణలు ముఖ్యమంత్రి ప్రస్తావించారెడ్డిగాని ప్రదాని ఇందిరగాని ఖండించలేదని శ్రీ కొండయ్య వక్కాణించారు.

అధికారాన్ని దుర్వినియోగపరచి అన్ని సంప్రదాయాలు మర్యాదలను విస్మరించి ఉత్తర ప్రదేశ్‌లో మైనారిటి వర్గాన్ని అధికారంలో వుండకుండా శ్రీమతి ఇందిర ప్రయత్నించారని, కేరళలో అధికార కాంగ్రెసుకే మెజారిటీ వుండగా కమ్యూనిస్టు పార్టీకి అధికారం కట్టపెట్టడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

గుంటూరు, తొంటాయి సమావేశాలలో శాసనసభ మండలి పోటీలకు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను సమర్థించారనికూడా శ్రీ కొండయ్య ఆరోపించారు.

సోవియెట్ విదేశాంగ విధానానికి ఇందిర ప్రభుత్వం "బ్లాంక్ చెక్" వలె పని చేస్తున్నదనికూడా రాష్ట్ర పాత కాంగ్రెసు నాయకులు ఆరోపించారు

ప్రతి గ్రామ కాంగ్రెసు కూడా జనరల్ ఎన్నికలకు సిద్ధం వుండాలని చివరకు తీర్పునిచ్చేది ప్రజలేనని అది ముఖ్యమంత్రి చేతులలో లేదని ఆయన హితవు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ సంజీవరెడ్డికి స్వాగతం లభించదని ముఖ్యమంత్రి భావించారని, అయితే సరైన వ్యక్తిని సక్రమమైన సిద్ధాంతాన్ని ప్రజలు అహ్వానించుకోలేదు ప్రస్తుతపర్యటనలో ప్రజలు విరూపించారని కూడా శ్రీ కొండయ్య అన్నారు.

అధికార బలంతో ఎవరో కొందరికి అనవిధరమైన సహాయాలు చేసినంత మాత్రంలో ప్రజల మనసులను మార్చలేనని ఆయన అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వమంటే ప్రజలకు ఏవగింపు కలిగిందని వివరించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఆయనను గుడ్డిగా అనుసరించే వారు భవ్యప్రజను తప్పిత మాత్రమే నిర్ణయించగలరని ఆయన అన్నారు.

షెడ్యూల్డు కులాల విద్యార్థుల స్కాలర్ షిప్పులు

పెంచవలెనని కావలి గోష్ఠిలో డాక్టర్ జగన్నాథరెడ్డి సూచన

కావలి నవంబరు 7— బెంగుళూరు నగరంలో 120 మురికివాడలున్నాయని, వాటిలో 1 లక్ష 50 వేల మంది ప్రజలు నివసిస్తున్నారని మైసూరు రాష్ట్ర మురికివాడల ప్రజల సదస్సు అధ్యక్షుడు శ్రీ పి. జి. ముత్తప్ప కావలిలో జరుగుతున్న షెడ్యూల్డు కులాల, తెగల, వెనుకబడిన తరగతుల ప్రజల గోష్ఠిలో మాట్లాడుతూ తెలియజేశారు.

హైదరాబాదీకు చెందిన గిరిజన రిసెర్చి ట్రయినింగ్ సంస్థ కావలిలోని జవహర్ భారతీకాలేజ సంయుక్తఆధ్వర్యాన కావలిలో జరుగుతున్న గోష్ఠిలో శ్రీ ముత్తప్ప పార్లమెంటులో ఈ విషయాన్ని వెల్లడించారు.

మైసూర్ రాష్ట్రంలోని మురికివాడల్లో ఆయన ఒక పరిశోధకబృందం గోష్ఠిలో సమర్పించారు.

మురికివాడల సదస్సు అధ్యక్షుడు మైసూరు రాష్ట్రంలో, "స్టేట్ సిద్ధులు" అనే పేర కొందరు పలంటీర్లు మురికివాడలలో నివసించి పేదప్రజల సంక్షేమంకోసం కృషి చేయడానికి ఏర్పరచబడినవారని ఆయన అన్నారు.

మొత్తం మైసూరు రాష్ట్రంలోవున్న 250 మురికివాడలలో, 3 లక్షలమందిప్రజలు నివసిస్తున్నారని క్రమేణా "వైట్ పట్టుల" సేవా కార్యక్రమం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపిం చేయ పథకాలు రూపొందించినట్టు శ్రీ ముత్తప్ప తెలియజేశారు.

ఆకాశాన్ని అంటుతున్న ధరల దృష్ట్యా షెడ్యూల్డు కులాలు, తెగల, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు స్కాలర్ షిప్పుల సంఖ్యను మొత్తాన్ని అధికం చేయాలని శ్రీ వెంకటేశ్వరవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. జగన్నాథరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులు విద్యార్థులమధ్యహృదయ పూర్వకమైన అనుబంధం వుండాలని వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వెనుకబడిన తరగతుల విద్యార్థులకు చేసినంత సహాయం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆయన వాగ్దానం చేశారు.

పాకిస్తాన్ మెరవుదాడి వార్త

గూఢచారి శాఖనుంచి రాలేదని రక్షణ శాఖ స్టేట్ మంత్రి వివరణ

అహమ్మదాబాద్, నవంబర్ 7—పాకిస్తాన్ మన దేశంపై ఇజ్రాయిల్ పద్ధతిలో మెరవుదాడి చేయవచ్చునన్న లోగడ తాము చెప్పిన సమాచారం గూఢచారి శాఖ నుంచి వచ్చినదన్న వార్తను రక్షణ శాఖ స్టేట్ మంత్రి శ్రీ నరేంద్రసింహ మహీదా ఖండించారు.

ఇది మాకు అందిన మామూలు సమాచారాన్నిబట్టి తెలిసినదేనని ఆయన అన్నాడు.

ఇండియా-బర్మా సరిహద్దు నిర్ణయం

రంగూన్, నవంబరు 7— ఇండియా-బర్మాల సరిహద్దులో మరొక 22 మైళ్ళ రంగంలో సరిహద్దు నిర్ణయం కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని నవంబరు ఒకటవ తేదీనుంచి ప్రారంభించాయి. మొత్తం సరిహద్దు 800 మైళ్ళు

లోకంతీరు

"చెప్పేదేమిటో గట్టిగా చెప్పు: అసెంబ్లీలో మంత్రి పలె ననుగుతావు దేనికయ్యా!"

రైలు ప్రమాదాల నివారణకు చర్యలు

మంత్రి శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 7— రైల్వే ప్రమాదాల నివారణకు నిర్ణయించిన చర్యలను గురించి రైల్వేమంత్రి శ్రీ నందా విన్న ప్రకటించారు.

రైల్వే మండలాల జనరల్ మేనేజర్స్ ప్రత్యేక సమావేశం అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎనిమిది, సెప్టెంబర్ మధ్య కాలంలో ప్రమాదాల సంఖ్య గత సంవత్సరం ఇదేకాలంలో సంఖ్యకంటె తగ్గినప్పటికి రైళ్ళు ఢీకొనడానికి సంబంధించిన సంఘటనలు 23 మంది 27కు పెరిగాయని అన్నారు

ప్రమాదకర సిగ్నల్‌కూడా డ్రైవర్స్ స్పష్టంగా గమనించడంలేదు ఒక కారణమని, అందుకు "డ్రైవర్స్ విజిలెన్స్ కంట్రోల్" అనే పథకాన్ని ప్రవేశపెట్టబోతున్నారని ఆయన చెప్పారు.

కాకినాడలో యువతి హత్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ నవంబరు 7— ద్వారంపూడి పాడు అను 20 సంవత్సరాల యువతిని తేదీ 5 వ తేదీ పాయంత్రం రిక్షాలో గాంధీ నగరి ప్రదేశానికి వెడుతుండగా ఒక వ్యక్తి ఆమెను రిక్షాలోంచి బయటకు లాగి కత్తితో పొడిచి హత్యచేసినట్టు తెలియవచ్చింది. పోలీసులు నిందితుని అరెస్టు చేసి ఐ.పి.సి 302 సెక్షన్ క్రింద కేసు నిజపడ చేశారు. కాకినాడ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఇ. ఎ రామయ్య స్వయంపేక్షణ క్రింద దర్యాప్తు జరుగుతున్నది

వాషింగ్టన్, నవంబరు 7— మూడు రోజులలో దేశం విడిచివెళ్ళవలసిందిగా అమెరికా ఈ తర్వ గైకొన్నది.

1.5 లక్షల టన్నుల మేరకు న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి

1973-74 నాటికి దేశంలో జరుగుతుందని ఢిల్లీ సదస్సులో శ్రీ వెంకటప్పయ్య వెల్లడి

కాగితం గుజ్జు తయారుకు వ్యవసాయ ఉత్పత్తులలో మిగులు సరుకులను ఉపయోగించాలని సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 7— న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి 1973-74 సంవత్సరానికి అయిదు రెట్లు-1.50 లక్షల టన్నులకు పెరుగుతుందని ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ వి. వెంకటప్పయ్య నే దీక్కడ చెప్పారు.

1968-69 సంవత్సరంలో 31 వేల టన్నుల న్యూస్ ప్రింటే మాత్రం దేశంలో ఉత్పత్తి అయ్యిందని ఆయన చెప్పారు. చెరకు పిప్పి, గడ్డిగాదం నుంచి కాగితం గుజ్జు ఉత్పత్తిపై అంతర్జాతీయ గోష్ఠి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ వెంకటప్పయ్య ఈ విషయం చెప్పారు

కాగితం కాగితం అట్టల 1968-69 లో 6.46 లక్షల టన్నుల ఉత్పత్తి అయ్యాయని 1973-74 సంవత్సరానికి 8.50 లక్షల టన్నుల ఉత్పత్తి అవుతాయని అతిస్తున్నట్టు ఆయన చెప్పారు

1970 సంవత్సరంలో 7.40 లక్షల టన్నుల కాగితం ఉత్పత్తి అవుతుందని భావిస్తున్నారని, 1971-72 నాటికి ఉత్పత్తి శక్తి 8.10 లక్షల టన్నులకు పెరగవచ్చునని అయినప్పటికీ ఇంకా కోరత ఉంటుందని శ్రీ వెంకటప్పయ్య చెప్పారు

1974 నాటికి 1.80 లక్షల టన్నుల అదనపు కాగితం ఉత్పత్తిశక్తి పెంచే ముమ్మర కార్యక్రమాల ప్రతిపాదనలు ప్రస్తుతం పరిశీలనలో వున్నాయని ఆయన తెలియజేశారు

కాగితం ఉత్పత్తికి చెరకుపిప్పి వ్యవసాయ ఉత్పత్తులలో మిగిలిపోయిన సరుకులను ఉపయోగించవలసిందని శ్రీ వెంకటప్పయ్య దేశంలోని కాగితం ఉత్పత్తిదారులను కోరారు.

భారత దేశానికి, విదేశాలకు చెందిన పెక్కుమంది సాంకేతిక నిపుణులు యత్నమానాలు వాణిజ్యవేత్తలు ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

అంతకుముందు కాగితపు సాంకేతిక నిపుణుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ రోవన్ ఎల్. భట్నాగర్ స్వాగతం చెప్పారు

కాగితం కొరతను అధిగమించడానికి చెరకు పిప్పిని కాగితం మిల్లులకు సప్లయి చేయాలని, తక్కెర మిల్లులకు చెరకు పిప్పి స్థానంలో పల్పేవ్ ఆయిల్‌ను, ఇతర ఇంధనాన్ని గాని అత్యధికమైన రేటుకు సప్లయి చేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం చెరకు పిప్పిని తక్కెర మిల్లులలో ఇంధనంగా ఉపయోగిస్తున్నారు.

"నక్సలైట్ పోరాటాన్ని విరమించే సమస్యలేదు"

విశాఖలో ఉగ్రవాద నాయకుల వెల్లడి

విశాఖపట్టణం, నవంబరు 7— భారత బూర్జువా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేడు ఉధృతమైన పోరాటాన్ని విరమించే సమస్యలేనేలేదని. లక్ష్యాన్ని సాధించేంతవరకు పోరాటం కొనసాగించబడుతుందని ఆంధ్రప్రదేశ్ నక్సలైట్ నాయకులు శ్రీ చౌదరి తేజేశ్వరరావు, డాక్టర్ ఎం ఎల్. వారాయణ విన్న వినిపించారు.

ఎదారణ జరపడానికి వీరిని కోర్టుకు తీసుకు వచ్చిన సందర్భంగా యూ ఎల్ ఐ ఎలకరికి వీరు తమ ఉద్దేశాన్ని వివరించారు.

నక్సలైట్ ఖైదీలందరిని ప్రభుత్వం క్షమించే పద్ధతిలో తాము పోరాటాన్ని విరమించడానికి సిద్ధంగా వున్నట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలన్నీ వ్యాపితాన్ని పోరాటాన్ని విరమించడానికి మాకు హక్కు లేదు అని వారు వాక్కు వక్కాణించారు.

"సమ్మిళిత, ప్రజా ఉద్యమాన, అవ్యాప్తి పాలు జేయడానికి ప్రభుత్వం ఈ కొత్త కథన సృష్టించింది' అనివారన్నారు

ప్రభుత్వమే ఈ కథను కల్పించిందని తాము పిటిన నిరసనను ప్రభుత్వం తిరస్కరించినట్లు ప్రచారం చేస్తున్నదని తాము తెలియజేశారు.

ప్రతిపక్షాల జాతీయ ఐక్యసంఘటన

శ్రీ మసాని ప్రతిపాదనపట్ల జనసంఘం సుముఖత

న్యూఢిల్లీ, నవంబరు 7— ప్రతిపక్షాలు జాతీయ ఐక్యసంఘటన ఏర్పాటు ప్రతిపాదనను వ్యతిరేకించినట్లు తిరిగి పూర్వపరిస్థితి జనసంఘం పార్లమెంటరీ కమిటి విన్న హర్షం ప్రకటించింది. జనసంఘ కార్యవర్గం రెండు రోజుల సమావేశం విన్న ఇక్కడి ప్రారంభమయింది.

ఈ ప్రతిపాదనపై ఒక తీర్మానం గైకొనవలసిన బాధ్యత ప్రతిపక్ష కాంగ్రెసుపైనున్నదని జనసంఘం కార్యవర్గం అభిప్రాయపడింది.

స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ ఎం. ఆర్. మసాని జనసంఘ అధ్యక్షులు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయికి వ్రాసిన లేఖను గురించి జనసంఘ కార్యవర్గం చర్చించింది ప్రతిపక్షాల ఐక్యసంఘటన ఏర్పాటు ప్రతిపాదనను ఆ లేఖలో శ్రీ మసాని తెలియజేశారు.

తమ పార్టీ జాతీయ ఐక్యసంఘటన ఏర్పాటు సమ్మతమేనని శ్రీ వాజ్‌పాయి శ్రీ మసానికి లేఖకు జవాబు వ్రాస్తూ పేర్కొన్నారు

ఐక్యసంఘటన ఏర్పాటు విషయంలో ఎట్టి సంప్రతింపులు జరగలేదని జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. భండారి తెలిపారు.

జనసంఘం, స్వతంత్ర పార్టీలతో ఐక్యసంఘటన ఏర్పాటు చెయవచ్చునా అని విలేకరులు శ్రీ భండారిని ప్రశ్నించగా అటి ప్రతిపాదన లేదని అన్నారు.

ఐక్యసంఘటన ఏర్పాటు జరిగితే అది పార్లమెంటుకు మాత్రమే పరిమితమై వుండదని ఆయన స్పష్టపరిచారు.

ఎన్నికల వివియంలో ప్రధాని ప్రకటనను పరిగణలోకి తీసుకొనకుండా పార్టీ కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధపడాలని పార్టీ శాఖలకు ఆదేశించినట్లు శ్రీ భండారి పేర్కొన్నారు.

ప్రధాని ప్రకటనను పిళ్ళపించకపోవడానికి కారణ మేమిటి అని ప్రశ్నించగా, "పరిస్థితులపై మా అంచనా మాకు వుంది" అని ఆయన అన్నారు.

పార్లమెంటుకు మాత్రమే ఎన్నికలు జరిపించాలని ప్రధాని ఆలోచిస్తున్నట్లు శ్రీ భండారి పేర్కొన్నారు.

ఉత్తర కలకత్తాలో పోలీసు కాల్పులు

ఘర్షణ పడుతున్న రెండు ప్రత్యర్థి రాజకీయ పార్టీల గుంపులను చెదరగొట్టడానికై

కలకత్తా నవంబరు 7— ఉత్తర కలకత్తాలోని తోరణాల పోలీసుస్టేషన్ పరిధిలోని పేమకుల్లా ప్రాంతంలో దాంబులతోను, రాళ్ళతోను కొట్టుకొంటున్న మార్క్సిస్టు పార్టీ, ఫార్వర్డ్ బ్లాక్ మద్దతుదారులను చెదరగొట్టడానికి గత రాత్రి పోలీసులు రెండు రౌండ్లు కాల్పులు.

కాల్పులవల్ల ఎవరూ గాయపడలేదు. ఈ సందర్భంగా ఇద్దరిని అరెస్టు చేశారు. అక్కడికి సమీపంలో మార్క్సిస్టు పార్టీ మద్దతుదార్లు, నక్సలైట్ల మధ్య జరిగిన తీవ్ర సంఘర్షణలో పిడుగుపిడి బాంబుల ప్రేలుళ్ళవల్ల గాయాలు తగిలాయి పోలీసుల వెంటనే ఆ ప్రాంతానికి వెళ్ళారు. కాని ఘర్షణ పడుతున్న ఆ గుంపులు వీధి దీపాలు తీసివేయడంవల్ల పోలీసులు చీకటిలో ఎవరిని ఎలా కొట్టారు.

అసన్‌సోల్ జైలు అధికారుల అదేశం

ఖైదీల పత్రికలు ఖైదీల వరకే తోడ్పడాలన్న ఆరోపణపై

అసన్‌సోల్, నవంబరు 7— స్థానిక సబ్ జైలు దుమ, హెడ్‌వార్డర్లు, ఇద్దరు జార్జర్లను పోలీసుల వల అరెస్టు చేశారు. లంచం ఇవ్వడం ద్వారా జైలులో ఒకటవ తేదీన తాము జైలునుంచి తప్పించుకుపోవడానికి పారిపోయిన వారిలో తిరిగి పట్టుబడిన వ్యక్తి పెల్లడించడంతో ఈ అరెస్టు చేశారు

జైలునుంచి తాము తప్పించుకుపోవడానికి జైలుకు గురు తమ సహచరులు జైలులకు 18 వేల రూపాయలు ఇచ్చినట్లు నవంబరు 1 వ తేదీన బీహార్‌లో తిరిగి అరెస్టు అయిన పాదువింగ్ ఆర్డర్లీలు ఎదుట తమ ప్రకటనలో అంగీకరించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల అమలు సమస్య

నదీజలాల వివాదం అడ్డంకిగా వుందని శ్రీ జైన్ వివరణ

రాయ్‌పూర్ నవంబరు 7— పనులు ఎక్కువగా వున్నప్పటికీ మధ్యప్రదేశ్‌లో సాగుభూమి శాతం చాలా తక్కువగా వుండం ద్వితీయ ఇరిగేషన్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ అశిత్‌ప్రసాద్ జైన్ విన్న ఇక్కడి చెప్పారు. ఇరిగేషన్ పనులను పూర్తిగా ఉపయోగించుకోవడం లేదని ఆయన చెప్పారు

పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మన దేశ సాగుభూమి 23 శాతం వుండగా మధ్యప్రదేశ్‌లో 6.5 శాతం మాత్రం వుందని ఆయన చెప్పారు అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాలుకూడా ఈ విషయంలో గొప్ప అడ్డంకిగా వున్నాయ

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

ఇద్దరు రాష్ట్రపతుల అంగరక్షకుని దృష్టిలో భారత నాయకులు, భారతీయ రాజకీయాలు

1961-63 సంవత్సరాలమధ్య చరిత్రపై కొత్త కోణంనుంచి కొత్త వెలుగు

మేజర్ పి ఎన్. దత్త రాష్ట్రపతి భవన్‌లో అంగరక్షకుడుగా సుమారు మూడేళ్లు మాత్రమే పనిచేశాడు అయినా, ఆయనకు ఇద్దరు రాష్ట్రపతుల సాన్నిహిత్యం లభించింది. ఒకరు డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెండవవారు డాక్టర్ రాధాకృష్ణన్. ఇందువల్ల ఆయన ఎన్నో విషయాలను స్వయంగా చూడ్డానికి వినడానికి అవకాశం కలిగింది.

పైగా, 1961-1963 మధ్య కాలం మన దేశ చరిత్రలో క్లిష్టమైన సమయం సంక్షుభితమైనది పట్టుదల, అందువల్ల మేజర్ దత్త దూసినవి విన్నవి చారిత్రక ప్రాముఖ్యం కలిగిన విశేషాలు కూడా.

ఉద్యోగ విరమణ చేసిన తర్వాతనైతే ఏ-ఉద్యోగి తాను పనిచేస్తున్న కాలంలో చూసినవాటిని, విన్నవాటిని అన్నిటిని బహిరంగం చేయగలడని మనం భావించరాదు. అయితే మేజర్ దత్త తాను వ్రాసిన "సత్ యూ ప్రెసిడెంట్స్" (గంథంలో తగుమాత్రంగా రహస్యాలను బహిర్గతం చేయకపోలేదు. ఇందువల్లనే ఆయన పుస్తకాన్ని చదవడం మొదలు పెడితే తుదివరకు పట్టి పెట్టలేము. దాని ఉపశీర్షిక "ది ఇన్‌సైడ్ స్టోరీ." ఈ ఉపశీర్షికకు తగినట్టుగానే ఇంతకు పూర్వం ఎవరూ చెప్పని ఎన్నో విషయాలను ఈ పుస్తకం మొట్టమొదటిసారిగా వెల్లడి చేస్తున్నది. కొన్నిచోట్ల గంభీరంగా, మరొకొన్ని చోట్ల హాస్యధోరణిలో నడిచిన ఈ పుస్తకంలో ఒక పెద్ద సందేశమే కలిగించవచ్చు.

మేజర్ దత్త వెల్లడించిన ప్రధాన విశేషాలలో ఒకటి 1962 నాటి "యల్లోవార్మీ" (చైనీస్ దురాక్రమణ). ఈ "ఎనుపువన్నె తుపాకు" లలిగొన్న మొట్టమొదటి వ్యక్తి నెహ్రూ ఎవరికి తరిగే వారిని గుర్తిస్తూ సమ్మె అయిన విశ్వాసాన్ని, ఉద్దేశాలను, సిద్ధాంతాలను తిరస్కరించడాన్ని, ఎవరిని ఎలా ఎదుర్కోవాలో తెలియకపోవడాన్ని, ఎవరినీ నమ్మలేకపోవడాన్ని, ఎవరినీ నమ్మకపోవడాన్ని, ఎవరినీ నమ్మకపోవడాన్ని, ఎవరినీ నమ్మ

పుస్తకాలు

సింధీ సాహిత్య చరిత్ర

సంస్కృతంనుంచి ఉద్భవించినదే సింధీ భాష అయితే, అది పరాపరి సంస్కృతం నుంచే వచ్చినదా, లేక సంస్కృతజన్యమైన వేరొక భాషనుంచి వచ్చినదా అనేది తెలియదు.

డాక్టర్ ఇ. ట్రంప్ అభిప్రాయపడుతున్నదాన్నిబట్టి "అది పూర్తిగా సంస్కృతజన్యమైన భాష. ఇతర ఉత్తర భారత భాషలలో కంటె సింధీలో అన్య భాషా పదాలు తక్కువ". డా. వర్ డాక్టర్ గ్రియర్సన్ అభిప్రాయంప్రకారం "ప్రవర్త అనే అపభ్రంశ వ్యావహారికంనుంచి పుట్టిన భాష సింధీ. ఇంకా కొందరు సింధీ సంస్కృతం నుంచి పుట్టినదికాదని, సంస్కృతమే సింధీ నుంచి వచ్చినదని చెబుతున్నారు. వారి అభిప్రాయం ప్రకారం "సంస్కృతానికిముందె సింధీ వున్నది. అది వేదాలకంటె ప్రాచీనమైనది."

సింధీ ఏ విధంగా, దేనినుంచి ఆవిర్భవించినా, భారత ఖండంలోని అత్యంత ప్రాచీన భాషలలో ఒకటిగా దాన్ని పేర్కొనవచ్చు. ఉర్దూ, పంజాబీ, బెంగాలీవలె అది భారతీయ భాషేకాదు, పాకిస్తానీ భాషకూడా. ఈ భాషను గురించి డా. వి. వీ. ఇలా వ్రాశారు. "గోదావరిపండి ఎరిమాల్చి, పూరిగుడి నుంచి వెలువడే పాత వాసనను పోలినదేనా వంజారీ, సింధీ భాషలలో వున్నది. ఇండియా ప్రాగ్భాగంలోని సంస్కృతమైన, పాండిత్య ప్రకర్షకమైన భాషలకంటె ఇవి ఎంతో సహజమైనవి, హృదయంగమమైనవి."

సింధీ పురాతన భాష అయినా, దాని సాహిత్యం ఇటీవలిది. జానపదగాథలు, గేయాల రూపంలో కాక. లిఖిత రూపంలో అది విదేశీయుల శతాబ్దిలో మూడవ దశాబ్దం నుండే ప్రారంభమైంది. ఆ భాషలో ప్రప్రథముడే కాక అగ్రగణ్యుడైన కవి షా అబ్దుల్ లతీఫ్. అతడు సూఫీ వేదాంతి. ప్రజల భాషలో ప్రజలకోసం అతడు గానం చేశాడు. ప్రేమ, దైవం, ఆత్మజ్ఞానాల గురించి అతడు కవితలు వ్రాశాడు. షా తన ఉద్యోగిక వారసుడుగా సచల్‌ను పేర్కొన్నాడు. షా తనపట్ల వుంచిన విశ్వాసానికి తగినట్లుగానే సచల్ కూడా ఉత్తమ సాహిత్యం సృష్టించాడు. షెల్లీలాగని హాఫిజ్‌లాగని భోళ్ళదగినంతగా కాకపోయినా వారి [illegible] అనుకరణలు అనకాలంలోని అనిపిస్తాయి.

చిత్ర జీవితాల నరనరంలో పైపైలాగా వుండే పిన్నల మనస్సులకు చక్కటి రూపురేఖలు ఏర్పడగలవు. ఆ దృష్టితో చూసినప్పుడు ఇటువంటి పుస్తకాల ప్రయోజనం చాలా వుందనిపిస్తుంది. —అమరేంద్ర

"TRIUMPH OF LOVE"

[రచన: కిరణ్. ప్రచురణ: 12-1-1968 ఓల్డ్ వలేంట్లి, హైదరాబాద్-1.]

ఒక విధంగా చూస్తే మాతృభాషలో కంటె పరభాషలో కవితలు రచించడం సులభతరం. ఇందుకు భాషా, వైజ్ఞానికకారణాలే కాక, మనో వైజ్ఞానికకారణాలుకూడావున్నాయి. మాతృభాషలో రచించినపుడు రచయితకు, పాఠకులకికూడా ఆ భాషలోని లోపాలు వెంటనే తెలిసిపోతాయి. పరభాషలో అంత త్వరలో తెలవు. సామాన్య వివరాలు కూడా పరభాషలో అభివ్యక్తమైనపుడు అసామాన్యంగా తెలుస్తుంది. అదే పద్యం మాతృభాషలో రూపం తాలిస్తే పేలవంగా తెలుస్తుంది. భారతీయ కవులు చాలా మంది ఇంగ్లీషులో కవిత అల్లి ఇంగ్లీషువారి చేత కూడా ప్రశంసలు పొందారు. ఇప్పటికీ కొందరు భారతీయులు ఇంగ్లీషులో కవితలు అల్లుతూనే వున్నారు అందుకు వారిని అభినందించవలసిందే.

ఏ భాషలో వ్రాసినా కొందరు కవులు తమ ఆనందం నిమిత్తమే వ్రాసుకొంటారు; మరికొందరు పాఠకుల నిమిత్తం వ్రాస్తారు; ఇంకొందరు తమ ఆనందం నిమిత్తం, పాఠకుల నిమిత్తం కూడా వ్రాస్తారు. ఈ మూడవవారి సంఖ్యయే ఎక్కువ. ఈ చిన్న ఇంగ్లీషు కవిత పుస్తకాన్ని తెరచి చూస్తే కవి తన ఆనందం నిమిత్తమే ఎక్కువగా ఈ రచనలను చేసినట్లు తెలుస్తుంది. ఎందుకంటే ఇందులోని కథ చాలా వ్యక్తిగతం, రచించిన కవి మాత్రమే ఎక్కువగా అనందించేదిగా తోచుతుంది ఇటువంటి వైయక్తిక రచనకు పిలువ లేదని కాదుకాని పాఠకులు కవి అనుభవించే ఆనందాన్ని సరిగా అందుకోలేరు.

కవితలన్నీ ముక్తఛందం (Free verse) లో రచించబడినాయి. రొమాంటిక్ సంప్రదాయానికి చెంది వుంటాయి కవితలు. ఈనివయాన్ని పుస్తకం పేరే తెలుపుతుంది "Triumph of Love" అని. ఇందులోని కొన్ని కొన్ని చరణాలు చూస్తాయి.

"Bring me a message of hope (You can bring odour and love) For you are a Spring in Autumn"

అదే విధంగా మరొక చోట:

"Come, be not shy, dear. My life is but a shadow that follows you"

మరి రెండు చరణాలు:

"Love also those who do not love you, But do not sing for those who do not enjoy"

ఈ కవి భావుకుడు. ఇంగ్లీషు భాషమీద కూడా కొంత అధికారం వున్నవాడు. ఈ రచన అద్భుతంగా వున్నదని కాని, అపరే బాగుందులేదని కాని అంటే అది అబద్ధం అవుతుంది.

—పారదర్శి



మధ్యప్రదేశ్ హైకోర్టు (జబల్‌పూర్)

—ఫొటో: కె. కుసుమ మోహనరావు

పాశ్చాత్య దేశాలలో పరిశ్రమలు తెచ్చిపెట్టిన కొత్త సమస్యలు

వైర్సింగ్‌టన్‌లో హెల్‌ముట్ మెర్కర్ వచ్చులర్ హిస్టరీ మ్యూజియంను చాల కొత్త ఎక్కిళ్లతో అభివృద్ధిచేశారు. దేనిని కూడా వృక్షశాస్త్రం చదువుకున్నవాడిని కావడంచేత అయన కృషి ప్రాధాన్యతను అర్థంచేసుకోగలను. స్వీడన్‌లోని వనస్పతి అయన చాలా మాక్కుగా పరిశీలించారు. ప్రతిమొక్క ఇతర మొక్కలతో ఏ సాంగత్యంలో పెరుగుతుంది. ఆ సాన్నిహిత్యాన్ని "ఇకాలజీ" జీవావరణ సంబంధశాస్త్రం అంటారు. మైదాన ప్రాంతాలలో వుండే మొక్కలు అరణ్య ప్రాంతాలలో వుండే మొక్కలకంటే భిన్నంగా వుంటాయి. అలాగే విషమైన మొక్కలు ఇప్పుడు ఈ వాచ్యులర్ హిస్టరీ మ్యూజియంలో మూడేసి. వాటిగేసి ఎకరాల పొలం దున్నే శక్తి. అయా పొట్లలలో అయా మొక్కల సహజ వాతావరణాన్ని, లోగోతిక పరిస్థితులను వృక్షించి పెంచుతున్నారు వచ్చిన మైదానపు ప్రాంతాల ప్లాట్లలో పెరిగే మొక్కలు వాటి పరిసరాలలో పెరిగే ఇతర మొక్కలు తమ సహజమైన విస్తృతిలో పెంచబడుతున్నాయి. అదే విధంగా అటవీ ప్రాంతపు పాటులో అడవిలో పెరిగే మొక్కలు, చెట్లు సహజస్థితులలో పెంచబడుతున్నాయి అలాగే కొండ ప్రాంతాలకు సంబంధించినవీను. ఇవి చాలా అరుదైన విషయం, మొక్క సహజపరిస్థితులలో ఎ ఏ మొక్కలు ఎ ఏ విస్తృతిలో పెరుగుతాయో అది అంతా ఇక్కడి పరిశీలిస్తారు. ఈ క్లిష్టమైన సమస్య గురించి హెల్‌ముట్ బ్యాన్‌లో వుండగానే ఆలోచించేవారు. అందుచేతనే ఈ విషయంలో వున్న శ్రద్ధ ఒట్టి, వృక్షశాస్త్రమేకాక భూగర్భశాస్త్రం కూడా అయన అధివారు. దీని వల్ల ఎ ఎ మొక్కలకు ఏవేమున్న అవసరమోజాగ్రత్తగా చేయడానికి వీలుంటుంది. అందుచేత ఎచ్చిక మైదానపు ప్లాటులో పరిగా ఎచ్చిక మైదానపు మాటే వుంటుంది. అలాగే అడవి మొక్కల ప్లాటులో అడవి మొక్కలు, రాప్పు మొదలయినవి వుంటాయి. ఈ మ్యూజియంలో దాదాపు తడవవు ప్లాటులో నాలుగో భాగం ఈ ప్లాటులకే సరిపోయింది. ఆ ప్లాటులలో వుండే ప్రతి మొక్కను కూడా హెల్‌ముట్ పేరుపేరునా గుర్తిస్తారు. వాటి చరిత్ర అంతా కూడా అయనకు కంఠోపాఠమే.

నాచ్యులర్ హిస్టరీ మ్యూజియంలో వృక్షశాస్త్ర అధ్యయన సంబంధమైన మొక్కలు కూడా వున్నాయి. హెల్‌ముట్ నవ్వుతూ మిమ్మల్ని అక్కడకు తీసుకువెళ్ళాను. ఎందుకంటే మీరు ఆ మొక్కలను పీకివేస్తామంటారేమో" అని చమత్కరిస్తూ వివరించారు. పూల మొక్కలు తీసివేసి కూరగాయలు పెంచాలని భారత దేశంలో సాగించిన ఉద్యమం గురించి ఆయనకు తెలుసును. మ్యూజియం అనగా సాధారణంగా మనకు పెద్ద పెద్ద భవనాలు వాటిలో శిలావిగ్రహాలు, పూరాతన వస్తువులు, చేతి పరిశ్రమలు మొదలైనవి ప్రదర్శించడం అనుకుంటాము. కాని, వాచ్యులర్ హిస్టరీ మ్యూజియం అంటే నేను స్థిర చెప్పినట్లుగా విశాలమైన స్థలంలో మొక్కలు పెంచడం.

తమ సహజమైనటువంటి స్థితిగతులలో మొక్కలు పెరగడం అధ్యయనంచేసే హెల్‌ముట్‌లో భయంకరమైన యుద్ధ సమయపు అనుభూతులు నూతన దృష్టిని తెచ్చి పెట్టాయి. యూరప్. అమెరికాలోని చాల మంది శాస్త్రజ్ఞులవలె హెల్‌ముట్ కూడా తన శాస్త్ర పరిజ్ఞానాన్ని మానవ జీవిత సమస్యలతో జోడించవలసిన సమయం వచ్చిందని గుర్తించాడు. అందుచేతనే కేవలం వృక్షశాస్త్ర పరిశోధనతో ఆయన ఆగిపోవడంలేదు ఏ విధంగా అయితే చెట్ల చేమలకు సహజ వాతావరణం అవసరమో అదే విధంగా మానవ సమాజానికి కూడా ఒక వాతావరణం కావాలి. నీళ్ళు గాలి, త్రాగే పిడు, తినే ఆహారం, నివసించే పరిసరాలు వీటిలో కృత్రిమమైన మార్పులు. పారిశ్రామికీకరణ వల్ల, తత్సంబంధమైన ఇతర విషయాలవల్ల రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయి. ఎవిముల్లు దుష్పరిణామం, మానవ పరిసరాలలో మరింత మాలిన్యాన్ని తెచ్చిపెడుతున్నాయి. సహజంగానే డాక్టర్ హెల్‌ముట్ వీటి గురించి ఎంతో ఆందోళన చెందుతున్నారు. గాలి, నీరు కలుషితం కాకుండా చూడవలసిన బాధ్యత శాస్త్రజ్ఞులపై ఎంతైనా వుందని ఆయన నమ్మకం. అందుచేత ఒక ప్రక్క వాచ్యులర్ హిస్టరీ మ్యూజియంలో వృక్షశాస్త్ర సంబంధంగా గణనీయమైన కృషిచేయడమేకాక మానవ సమాజశాస్త్రంలో మానవునికి, పరిసరాలకు మధ్య వుండవలసిన సంబంధాల గురించి కూడా ఆయన శ్రద్ధవహిస్తున్నారు.

గాలి, నీరు కలుషితంకావడం మన దేశంలోకంటె పాశ్చాత్య దేశాలలో పెద్ద సమస్యగా వుంది. ఇప్పుడిప్పుడే మన దేశంలోని పెద్దపెద్ద పట్టణాలు ఈ సమస్యకులోనవుతున్నాయి. మన దేశంలో పట్టణాలు, పల్లెటూళ్ళు, పట్టణాలకు గాలి శుభ్రతలో చాలా తేడావుంది. జనాభా రద్దీవల్ల ఇంటిమీద ఇలు వుండి, వాడుకవాడే మారికినిచు సక్రమంగా పోవుటకు సరియైన అవకాశాలు లేక మురికి యెక్కువ పేరుకుపోతూ వుంది. అందుచేత మన అనుభవంలో ఎల్లెలోకంటె పట్టణాలలో ఎక్కువ దోమలు కనుపిస్తున్నాయి.

కలకత్తావంటి పెద్దపట్టణాలలో పరిస్థితి మరీ భయంకరంగా వుంటుంది. కర్మాగారాల పొగగొట్టాలనుంచి నిరంతరం వచ్చే పొగ ఆకాశాన్ని గాలిని కలుషితం చేస్తుంది. రోడ్డుకు రెండు ప్రక్కలా ఎత్తయిన అంతస్తుల భవనాలు గాలి స్వేచ్ఛగా ప్రవహించుటకు వీలు లేకుండా చేస్తాయి. అందుచేత గాలి కలుషితం అయినా గాలి పొగతో నిండి బయటకు పోకుండా అయిపోతుంది. ప్రజలను బాధిస్తుంది. అందుచేతనే కలకత్తావంటి పట్టణాలలో ప్రజలు ఇంత్రసుంచి బయటపడి పల్లెటూళ్లకు వెళ్ళాలని ప్రయత్నిస్తారు. ఇప్పుడు వెళ్ళాలా అని చూస్తూవుంటారు.

నవీనమానవులలో గాలి కలుషితంకావడం మనకు తేలికగా తెలుస్తుంది. ముఖ్యంగా పెద్దవి అటకు ఉన్నప్పుడు మేరు. కొన్ని వందలమంది ఆఫీసులో గాలి పీల్చడంలేక అంతకంటకు ప్రాణవాయువు తగి దగ్గు ఫుయుమోనియా [illegible] పెరుగుతుంది. అందుచేతనే సాధారణంగా పిల్లలు, ఒక్కొక్క [illegible]

రాశిచక్రం

	శని		
రాహు	రాశిచక్రం		
			కేతు
	బుధ	సూర్య, శుక్ర, గురు	శుక్ర

8-11-70 మొదలు 14-11-70 వరకు

(గ్రహస్థితి: మేషంలో శని; సింహంలో కేతువు; కన్యలో శుక్రుడు; తులలో సూర్య, గురు, శుక్రులు; వృశ్చికంలో బుధుడు; కుంభంలో రాహువు; చంద్రుడు కుంభ, మీన, మేష, వృషభాలలో.

వేడుకలవస్తు నూనెధరలు 9, 10, 13, 14 తేదీలలో మందీగా వుండును.

మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1 పా.

ఈ వారం అదాంతితో గడుస్తుంది. సంబంధంలేని బాధ్యతలు పైనపడుతుంది. వాటిని మీరు అప్పగించినవారు నిర్వహించే సందర్భంలో కొంచెమయినా సహాయం చేయండి. మీరు వెరవెర్చవలసిన సమయాలకు కావలసిన డబ్బు, ఎంత శ్రమపడినా సమకూరదు. వ్యవహార విషయాలలో కూడా మీ ఆలోచనలు అందరావు. ఇంకా కొత్త సమస్యలు తలయెత్తుతుంది. ఆరోగ్యం బాగుండదు. విద్యా ప్రయత్నాలకు విఘ్నాలు వస్తవి. అందువల్ల మీరు పర్యవేక్షణంతో అటంకాలలో మంచి అయిన పనికి పరిణామం అనుకూలంగా వుండేటట్లు చూచుకోవలసి వుంటుంది. వ్యాపారాలలో భాగస్తులుమారు పైచేయిగా వుంటుంది. 10, 11 తేదీలలో లోభాపహరమయినవార్తలు, చెవులలో బాధలు.

వృషభం: కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.

కుటుంబంలోని అప్తుల ఆరోగ్యం మొదలయినవి ఆటంకాలిగిస్తవి. ఈ వారం డబ్బు సమస్యలు ఎక్కువ. మీరు ఎదురు చూచిన డబ్బు మొత్తాలు రావు. మీరు ఇతరుల ప్రేరేపణతోగాని, మోజుతోగాని, తలతోకాటిని సాంఘిక కార్యక్రమాలపాల బాధ్యతలలో దిగవద్దు దిగితే, మీకుసహాయం చేసేవారు ఎవరు వుండరు. పైగా, అప్పులు, నిందలు పైనపడుతవి. వ్యాపారాలలో అడుగుడుగునా, అకరాలు వస్తూ వుంటవి. మిత్రులు, బంధువులు విరోధులుగా తయారవుతారు. ఇతరులవల్లనుంచి అప్తి, వస్తువులు రాబట్టుకోడానికి వివాదాలు. వ్యవహారాలకు దిగవలసి వస్తుంది. 9, 10 తేదీలలో ప్రయాణాలు, అధికారుల వల్ల ఇబ్బందులు.

మిథునం: మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.

డబ్బు విషయంలో మీరు ఇబ్బంది పడకుండగాని, మీగాక విద్య వ్యవహారాలలో చాలా చికాకులను ఎదుర్కొనవలసివస్తుంది. అకస్మాత్తుగా ప్రమాదాలు వచ్చిపడే మాటను దన్నవి. అలాగే, పెహరపీడ. జీవన్తి మీకు ఇచ్చే గ్రహాలు అనుకూలంగా వుండడం వల్ల మరొక ఇంత భయాలు వుండవు. బంధువులుగా, స్నేహితులుగా వుంటున్నవారితో వచ్చుకొన్న విరోధాలు వస్తవి. వృత్తి వ్యాపారాలలో చిక్కులు ఎస్తూ, పడుకొనిపోతూ వుంటవి. అప్తి వస్తువులు కొనే ప్రయత్నాలు ఈ వారం పెట్టుకోవద్దు. బుద్ధిబలాన్ని, వివేకాన్ని ఉపయోగించుకొని ముందుకు అడుగువేయడానికి ప్రయత్నించండి. 9, 10 తేదీలలో డబ్బు రాబడి, అప్పులు, తిరిగి రాబడి, సంతోషంగా గడిచిపోవడం.

కర్కాటకం: పునర్వసు పా4, పుష్యమి, ఆశ్లేష.

ఈ వారం బాలవరకు ప్రశాంతంగా గడుస్తుంది. మీకు కావలసిన డబ్బు మొదలయిన సామగ్రి శ్రమపడినపనరం లేకుండా అందుబాటులో వుంటుంది. కుటుంబంలో శుభప్రయోజనాలు ఏర్పడుతవి. అప్పులదాలయిన విద్యావ్యవహారాలు చాలా సంతృప్తికరంగా సాగుతూ వుంటవి. మీరు తెలుసుకొన్న దానిని ఇతరులకు వివరించే సందర్భాలలో మీరు చెప్పే తీపి ఒక్కొక్కప్పుడు పరిగా వుండదు మనిషిలో చదువు. ఉద్యోగం, వృత్తి, వ్యాపారాలలో సంతృప్తి పడదగిన మార్పులు వస్తవి. 8, 9 తేదీలు, ఖర్చులలో ఉన్నదానాలు, వస్త్రాలు.

సింహం: మఘ, పుబ్బ ఉత్తర 1పా

ఈ వారం విరాదంబరంగా, ఏ పదమయిన హడావిడి లేకుండా గడుస్తుంది. కార్యక్రమాన్ని చోటేమంచి కదలనవసరం లేకుండా, బుద్ధిబలంతో, మాట బలంతో పనులు సాధించుకోగలుగుతారు. మిత్రులు, బంధువులు, కోడలు మొదలయిన వారివలనుంచి లాభ ప్రయోజనం వుంటుంది. వ్యాపారాలు సాధారణంగా జరుగుతూ వుంటవి. వీటిని పెంపుచేయాలి అని భాగస్తులు మొదలయిన వారిని చేర్చుకొంటే, మీరు కొత్త చిక్కులను కొని తెచ్చుకోడమే అవుతుంది. ఉద్యోగంలో వృత్తి రాగల మార్పులకు కనబడుతవి. 9, 10 తేదీలలో అధికారుల అనుకూలత. స్వల్ప ఖర్చులు.

కన్య: ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.

ఈ వారం అకస్మాత్తుగా ఏర్పడిన ఉపద్రవాలను ఎదుర్కొనడంలో శ్రమపడతారు. డబ్బు అప్పుపెట్టడం జరుగుతుంది. మీకు పలహారాలు ఇష్టతకాకి అలవుపుకొన్నవారు. బుద్ధి బలం కలవారు వహోయపడతారు. ఆస్తికి, డబ్బుకు సంబంధించిన వివాద వ్యవహారాలు బాలవరకు పరిష్కారం అవుతవి. ఈ సంబంధంలో మీ దారికి కొన్ని అడంకాలు వస్తవి. అయినా, మీరు ఆ చిక్కులను తొలగించుకొని గట్టెక్కుతారు. మానసికంగా, కలవరాలు ఉండడంవల్ల కలలు, శకునాలు చికాకు కలిగించేవి కనబడుతూ ఉంటవి. 11, 12 తేదీలలో గాయాలు, త్రిప్పట.

తులా: చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.

వృత్తివ్యాపారాలలో వారంలోని మొదటి వారాలు రోజులు బాగా విరుద్ధాహకరంగా కనబడుతవి. ఏ అలోచనా, ఏ ప్రయత్నం కలిసివస్తు. వెనే ప్రతి అడుగు తప్పు అడుగుగానే తయారవుతుంది. వంతులో పైఅధికార గౌరవాలు ఎక్కువ, వాటివల్ల కూడా చిక్కులు కలియుచుండా వస్తవి. కుటుంబకార్యాలు అలోచనలు మొదట అనుకూలమయ్యేటట్టు కనబడి, చివరకు సమస్యలలో పడుతవి, పిల్లల చదువు, ఉద్యోగం విషయాలలో మీరు చేసే ప్రయత్నాలు తిన్నగా సరించినా, చివరకు అసంతృప్తికి దారితీస్తవి. ఆరోగ్యం బాగుండదు. 11, 12, 13 తేదీలలో ప్రాణ ప్రమాద భయాలు, నమ్మి వున్న డబ్బు చేతికి రాక ఇబ్బందులు.

వృశ్చికం: విశాఖ 4 పా. అనూరాధ. జ్యేష్ఠ.

మీకు డబ్బు యీయవలసినవారు యీయక పేచీలు పెడతారు. దీనివిగురించి బంధువులతో, స్నేహితులతో వాగ్వాదాలు వస్తవి. విద్యావ్యవహారాలలో విఘ్నాలు ఎక్కువ, వాటివిదాలలో దిగితే, మీకు గెలవాలి అనుకోడం చాలా తక్కువ. అందువల్ల హుషారుగా ఉండండి. ఉద్యోగంలో విరిమితంగా చిక్కులను కలిగించే స్థానం మార్పు వచ్చేటట్టు కనబడుతున్నది. కుటుంబంలో అప్తుల ఆరోగ్యం గురించి అందోళన నివారణ జరుగుతుంది. ఈ వారం డబ్బు ఖర్చు ఎక్కువ. కొన్ని ముఖ్య వ్యవహారాలలో మాటపిలాక పోతే అవకాశాలున్నవి. 13, 14 తేదీలలో శత్రువులు ముఖ్యమయిన పొరపాట్లకు లోనవుతారు.

ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.

వృత్తి వ్యాపారాలలో ఈ వారం బాగా లాభదాయకంగానే వుంటుంది. మీ అధికారం, హోదా పెరుగుతవి. మీతో కలసి పనిచేస్తూ వున్నవారు మీతో పేచీలు పెట్టుకొంటారు. మనసారా సహాయం చేయండి. మీకు కోర్టు వ్యవహారాలు క్రమపడి, పట్టుదలలు పెంచుకోవద్దు. పట్టా వ్యాపారం వంటి సాహసపు పనులలో ప్రవేశించవద్దు. ఈ వారం కుటుంబంలో పెద్ద అప్పులు ఏర్పడుతవి. అందుకు అవసరమయిన డబ్బు మీదగర వుండదు. అయినా, ఎలాగో చిక్కువడకుండా అప్పులు అడుగుతారు. 11, 12 తేదీలలో అశాంతి; దండగ ప్రయాణాలు.

మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4 పాద, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.

మీరు ఏ వృత్తివారయినా, అదాయం ఎంతఉన్న మీ జీవితపు నడక చాలా ప్రశాంతంగా నడుస్తుంది. గౌరవప్రదంగా ఉంటుంది. మీరు నిర్వహించవలసిన పనులలో బంధుమిత్రులు బాగా సహాయం చేస్తారు. గుర్తింపులో బాధలు ఏర్పడుతవి. తీవ్రమయిన స్థితికి పోకుండానే అనుకూలమవుతవి. కుటుంబంలో అతిథి అభ్యాగతుల రాకడి ఎక్కువగా ఉంటుంది. పంతంలో గౌరవ ప్రతిష్ఠలు పొందుతారు. మరొకవిధ యోగమయిన అస్తి. వాహనాలు మొదలయినవి సమకూర్చుకొంటారు. ఇతరుల అలోచనలు ఒక నిర్ణయానికి వస్తవి. 13, 14 తేదీలు ఎక్కువ అనుకూలమయిన రోజులు.

కుంభం: ధనిష్ఠ 3, 4 పా. పూర్వాభాద్ర 1, 2, 3 పా.

వృత్తి వ్యాపారాలలో ఈ వారం బాగా అనుకూలంగా ఉంటుంది. దర్జాగా పెరుగుతవి. రహదారులు కూడా పెరుగుతుంది. మీకు గౌరవం పెరుగుతుంది. మీ బుద్ధి వ్యవహారి నిర్ణయాలలో అనూ దాక్షిణ్యంతో నిలిచేస్తుంది. మీ బుద్ధిబలం ముందర, అధికారులంతటారు అల్లరిండుల్లో పోతారు. విద్యా ప్రయత్నాలలో ఈ వారం బాగా అనుకూలంగా ఉంటుంది. మీ పాత్రు [illegible] ప్రయత్నంగా, [illegible] ఉంటుంది. ఉద్యోగంలో తీవ్రమయిన వ్యవహారాలను ముఖ్యులందరి నిర్ణయాలతో నిలిపివేయగలుగుతారు. కుటుంబంలో ఆనందంగా ఉంటుంది. 10, 11, 12 తేదీలలో చిక్కులతో మంచి అయినవిధంగా [illegible] పనులు.

మీనం: పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారం విద్యాపరి పర్యంలో శ్రమా

(మిగతా 6 వ కాలంలో)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, ముషీరాబాద్, హైదరాబాద్

టెండరు నోటీసు

దిగువన తెలియజేయబడినవాటికి పోటీలో వారి నుండి మరియు యితర ఉత్సాహము గలవారి నుండి సీలువేసిన టెండర్లు జనరల్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, ముషీరాబాద్, హైదరాబాద్-20 వారిచే కోరబడుచున్నవి. టెండర్లు రిజిస్టర్డ్ అప్ అనలేవన్స్ వారిచే, వారి ఆఫీసులో 16.11.1970 తేదీ మధ్యాహ్నం గం. 12.00లు లోపల తీసుకోబడి, అదేరోజు గం. 15.00 లకు తెరువబడును.

వ. నెం.	వివరములు	ఎర్నెస్టు మనీ డిపాజిట్	లీజు కాలము
1.	కాంటీన్ బిల్డింగ్ నిర్మించుటకు గుంటూరు బస్సుస్టాండ్ వద్ద ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. స్థలము లీజుకు తీసుకొనుట.	రు. 1,000/-	5 సంవత్సరములు
2.	కాంటీన్ బిల్డింగు నిర్మించుటకు మచిలిపట్టణం బస్సుస్టాండు వద్ద ఎ. పి. ఎస్ ఆర్. టి. సి. స్థలము లీజుకు తీసుకొనుట.	రు. 1,000/-	5 సంవత్సరములు

పై తెలియజేయబడినవాటికి టెండరు షెడ్యూళ్ళు డిప్యూటీ ఇంజనీరు (హెడ్ ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. జనరల్ మేనేజరు వారి కార్యాలయము, ముషీరాబాద్, హైదరాబాద్ (ఆం. ప్ర.) వారిచే ప్రయోచేయబడును. టెండరు షెడ్యూళ్ళ అరీదుకు గాను రు. 5-20 లు (అయిదు రూపాయల ఇరువది పైసలు మాత్రము) చెల్లించాలి.

2. కాంటీన్ బిల్డింగ్ డ్రాయింగులు మరియు స్పెసిఫికేషన్లు మరియు నిబంధనలు వరతులు జనరల్ మేనేజర్, ఎ. పి. ఎస్ ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాద్-20 వారి కార్యాలయములో లభించును (డిప్యూటీ చైఫ్ ఇంజనీర్ అప్ అనలేవన్స్ (స); డ్రాయింగులు, స్పెసిఫికేషన్లు అఫీసు పని గంటలలో పరిశీలించుకొనవచ్చును

ఎర్నెస్టు మని డిపాజిట్ లేని టెండర్లు నిరాకరింపబడును.

3. ఎర్నెస్టుమనీ డిపాజిట్ లీజు అగ్రీమెంట్స్ అఫీసరువారి పే అఫీసులో నగదుగా గాని లేదా లీజు అగ్రీమెంట్స్ అఫీసరు, ఎ. పి. యస్. ఆర్. టి. సి; ముషీరాబాద్, హైదరాబాద్-20 వారి పేరు డ్రాఫ్ట్ డిమాండ్ డ్రాఫ్ట్‌ద్వారా గాని చెల్లించాలి. చెక్కులు అంగీకరించబడవు. ఎర్నెస్టు మనీకి, ఎటువంటి వడ్డీ చెల్లించబడదు.

4. కాంటీన్ బిల్డింగుకు స్థలము లీజు కాలము టెండరుదారులు తెలియజేయు ఉపయోగ్యత గురించి కాలము 5 సంవత్సరాలు అయివున్నది. టెండరుదారులు తెలియజేయు కనీస లీజు కాలము అవసరమని టెండర్ల పరిశీలనలో వ్రాయాస్థితి యివ్వబడును. ఇతర విషయములన్నీ సమానమే.

5. భూమి మరియు భవనములకు కనీస అద్దె నెలకు రు 10/-లు కలుపుకొని అద్దెను నిర్ణయించబడును. ఇతర నియమములు సమానమే. అంగీకరించిన అద్దెకు వ్యక్తులకు ప్రాధాన్యత యివ్వబడును.

6. పై కారణములు చూపకుండ టెండర్లన్నీ లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము జనరల్ మేనేజరు కలిగివున్నారు. జనరల్ మేనేజరు నిర్ణయము తుది నిర్ణయము అయివున్నది.

జనరల్ మేనేజరు.

కొత్తగొంతుతో కొత్త కవిత

శ్రీ, చితి-చింత. కవి: పేగుంట మోహన్ ప్రసాద్. ఎం. శేషాచలం అండ్ కో ప్రచురణ వెల 3.50.

కావ్య సంకలనానికి ఎంత చిత్రమైన పేరు! ఎందుకో "కృష్ణపక్షం" జ్ఞాపకం వచ్చింది. భావ కవిత్వ లక్షణమైన విషాదచ్ఛాయ పేదురుగా ప్రతి అండికలోను గోచరిస్తుంది. తీవ్రమైన అనుభూతి, విలక్షణమైన అభివ్యక్తి ప్రతిగేయంలోను ఎదురవుతున్నాయి. ప్రతికల పాయంతో భావాన్ని సూచించే రచన శిల్పం కవితకి వ్యక్తత్వం చేకూర్చింది. వచన కవితలో సొంత గొంతును వింత గొంతును విన్పిస్తుంటున్న వర్తమానకవి మోహన్ ప్రసాద్.

ఛందోబద్ధమైన కవిత్వం చేతకాక పద్యం అలవాటైన వచనగేయాలు రాయడానికి ఎవరు పూనుకోరు. వచన కవిత వల్ల ప్రముఖుడు చూపేదారు Robert Frost లాగా "is playing tennis with the net down" అని ఈనడించు కొచ్చు. కాని సంప్రదాయవిద్ధమైన కవిత్వంలో కొరవడిన స్వేచ్ఛకోసం కవి హృదయం కొనసాగించిన అన్వేషణా వరిలిపే వచనకవిత. రసవిన్యాసంతోనవల్ల గద్యానికి, పద్యానికి మధ్య వున్న అడ్డుగోడలు కూలిపోయి ఒక హృదయమైన రచనా విన్యాసం వెలువడింది.

ఛందస్సుల అశ్వహృదయం తెలిసిన వాళ్ళకు కవితలతో క్రొత్త వచన గేయాల తేమల పిడ కవితలుగా స్వారీ చేయగలుగుతారు. కవిత్వంలో అనాదర్శం కొదువ వచన కవిత. స్వతంత్రమైన భావసంస్పందనకు అనుగుణంగా పంక్తుల విడివి పెరుగుతూ, తరుగుతూ భావానికి శబ్దానికి, లయ విన్యాసానికి అంటిన్నమైన సంబంధం ఏర్పడుతుంది ఇదే వచనగేయాల హృదయమర్మం. ఈ స్వతంత్ర రహస్యం అకళించుకున్న శబ్ద శిల్పి మోహన్ ప్రసాద్. అయన పేరులో వున్న ప్రసాదగుణం కవితలో ఇనుమడించాలి. ఆధునిక కవిత్వపు అవలక్షణమైన అయోమయత్వానికి కవి ఎంతదూరంగా వుంటే అంత శ్రేయస్కరం. పరిణత శిల్పానికి స్పష్టత ముఖ్యలక్షణంగా పిల్లలు పరిగణిస్తారు. ఈ స్పష్టత భావమీద కవి అధికారం పెరిగినకొద్దీ పెరుగుతుంది. భావచేతనికి, శబ్దలతకు అనుగుణమైన శబ్దసంపదను కవి సమకూర్చిందాలి. అందుకే కవిత విద్యాధిక మోహన్ ప్రసాద్ శైలిలో ఇంగ్లీషు పలుకు బడి తగి తెలుగుతనం పెంపొంది ఇంకా ముందు అయిన రచించే కావ్యాలలో గుణాత్మకంగా అనిపిస్తున్నాయి. 'అన్ని పని దహించేది చితి, నిజివదహనం చేసేది చింత' అన్న శంకరాచార్య వాక్యాన్ని తీర్థకరగ గ్రహించిన దిలో కవికి సంప్రదాయంతో వున్న అనుబంధం స్ఫురించింది. అది ఇంకా గాఢమైన చేస్తు నాటుకుని మురిపిత కుసుమాలను

"దసరా బుల్లోడు"లో నాగేశ్వరరావు, గుమ్మడి, అంజలి బాణీశ్రీ

"దసరా బుల్లోడు" ఔట్‌డోర్ షూటింగ్

ఆది ఊరి మధ్యలోవున్న ఒక చెరువుగట్టు. ఆ చెరువులోని చేపల పేరంపాట ఆరంభమవుతున్నది. యువకుడు నాయకుడైన గోపి ఒక వర్గం కొమ్ముకొస్తుండగా, పెత్తందార్ల వర్గం మరొక వైపున చేరంపాటలో పై చెయ్యికోసం ప్రయత్నిస్తున్నది.

గోపీపాట 150 రూపాయలు!

రెండు వందలన్నారు పెత్తందార్లు!

ఇంతలో గోపి అన్న రామ అక్కడికి హుటాహుటిని ఆ డబ్బు తీసుకువచ్చి "తమ్ముడూ! ఎంత డబ్బయినాసరే పాడు! నే విస్తాను" అన్నాడు. చివరికి గోపి పాట వెగ్గింది.

పదవత్సరమంతా హాయిగా చేపలు పట్టుకొని అనుభవించు!" అంటూ గోపి. అతని అమ్మాయిలు పేరంపు చప్పు, కేరింతలు కొట్టుకుంటూ వెళ్ళిపోయారు. పెత్తందార్లు, వారి హంగుదార్లు తిల్లమొకం వేశారు.

ఈ సన్నివేశం జగపతి ఆర్ట్ పిక్చర్స్ వారి "దసరా బుల్లోడు" లోనిది. విజయవాడకు పైన్నే దూరంలో వున్న తిల్లపెనుమర్రు గ్రామంలో షూటింగు జరిగింది. దీనిలో గోపిగా "ఎన్టీ నాగేశ్వరరావు. అతని అన్నగా గుమ్మడి. పెత్తందార్లలో ఒకడుగా రాజాబాబు, కమెడియన్‌గా ఎద్దుశాలిలను తీశారు.

అంతకు పూర్వం గోపి వివాహపత్రికలో ఎక్కి ఊరేగుతూ పాడుతూ వుండగా అతని అనుచర బృందం అర్థంచేసే దృశ్యం [illegible]

ఈ చిత్రానికి తొలిసారిగా దర్శకత్వం వహిస్తున్న జానపది అధినేత శ్రీ విరమాచనేని. రాజేంద్రప్రసాద్ పెక్కు శత దినోత్సవ చిత్రాలను నిర్మించిన తమ సురీ చిత్ర నిర్మాణాన భూమిని జోడించారు. ఈ చిత్రాన్ని ఆయన అతి జాగ్రత్తగా, తన శ్రద్ధాసక్తులను, శక్తియుక్తులను కేంద్రీకరించి నిర్మించారని, చిత్రం కూడా చూచుకోవలసిన అవసరం లేకుండానే షూటింగు పనులు చేయడానికి అనువుగా వుండేటంత "పర్ఫెక్ట్"గా నిర్మించారని పరిశీలకులు అంటున్నారు.

(ఛాయా దర్శకత్వం శ్రీ ఎస్. వెంకటరత్నం)

తమ్ముల పండువెన్నెల రంగులలో నిర్మిస్తున్న ఈ చిత్రానికి పాటలు, మాటలు అత్రేయ రచించగా సంగీతాన్ని మహాదేవన్ సమకూర్చారు. "పట్టాభిరామ్" నాగేశ్వరరావు, బాణీశ్రీ, అంజలి, తంగిరాల, జమ్మనాథం మొదలైన పెక్కుమంది అగ్రశ్రేణి తారాగణంతోపాటు ఎస్. వి. రంగారావు, గుమ్మడి, నాగభూషణంవంటి మేటి క్యారెక్టర్ యాక్టర్లు ఈ చిత్రంలో నటించడం ఒక విశేషం.

ఈ చిత్రాన్ని సంక్రాంతి ముందు విడుదల చేయనున్నామని నిర్మాత శ్రీ రాజేంద్రప్రసాద్ మొన్న తిల్లపెనుమర్రులో ఈ షూటింగు కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన పత్రికావిలేఖరులతో చెప్పారు.

ఈ షూటింగు కార్యక్రమ నిర్వహణలో డిస్ట్రిబ్యూటర్స్ లక్ష్మీ ఫిలిమ్స్ తరపున శ్రీ టి. శివరామకృష్ణయ్య, శ్రీ పరాసాని తిమ్మహేశ్వరరావు లక్ష్మీ అడ్వర్టయిజర్స్ తరపున శ్రీ ఈడ్పుగంటి లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఇందరు ఆంగ్లేజీ తారాగణం పాల్గొన్నందున, ఈ షూటింగును తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాలనుంచి వేలాది జనం వచ్చారు.

లావు ఎక్కువగా వున్నవారు కాఫీలో పాలు కలుపుకుండా పట్టి తీసుకోవడం మంచిది. అలా చేయడం మూలాన ఇంకొలాస్టరాల్ నిర్మితి తగ్గుతుంది. [illegible]

"నా తమ్ముడు"లో భారతి, శోభన్‌బాబు

"అదృష్టదేవత"

శ్రీ విజయలలితా పిక్చర్స్‌వారి తొలివద చిత్రం "అదృష్టదేవత" పూర్తయి, విడుదలకు సిద్ధంగావుంది. మామూలు తొలివద చిత్రాలలోవుంటే స్టంటులు, కత్తియుద్ధాలు మాయలు, మంత్రాలతోపాటు శ్రీ శోభన్‌బాబు, రత్నకుమారి విరూపంచే ముగురు శ్రీల విశిష్టమైన కథావస్తువు కూడా ఈ చిత్రంలో వుంది. ఈ చిత్రంలో కథానాయకుడైన కాంతారావు చిత్రం మొదట భాగంలో శాస్త్రజ్ఞుడై అమాయకుడు. పిరికివాడైన యువరాజు నాగన్నగాను, రెండవభాగంలో సాహసవీరుడైన నాగేంద్రునిగా రెండు విభిన్న పాత్రలు పోషించగల ఒకే పాత్రను అద్భుతంగా పోషించాడు—ఇంతవరకూ అనేక చిత్రాలలో [illegible] ఈ చిత్రంలో కరుణ రస ప్రధానమైన పాత్రకు జీవం పోశారు. కొమ్ముల మాంత్రికునిగా రేలంగి క్రొత్త తరహా పాత్రను ధరించాడు.

విజయలలిత, గీతాంజలి జ్యోతిలక్ష్మి, లక్ష్మీకాంతమ్మ, మాలతి పుష్పకుమారి, సురేష్ శ్యామల రామకృష్ణ, సత్యనారాయణ, త్యాగరాజు, రాజీబాబు, అలురామలింగయ్య, రాజప్రసాద్ భూపాళ్, మిక్కిలినేని కోటేశ్వరరావు, పి. జె. శర్మ, విగ్గేరా తారాగణంతో పాటు సూరిన నటుడు డి. ధర్మారావ్, కృష్ణమాదారి పాల్గొన్నారు. పీటర్ అనే కుక్కచేసిన అద్భుత సాహస కృత్యాలు, పాములతో నటనాదాయకం ఈ చిత్రంలో విశేషంగా ప్రేక్షకులను ఆకర్షించగలవు.

చిత్రంలోగల ఏడు పాటలను శ్రీ కోదండపాణి స్వరకల్పనలో తుంటపాల, ఎస్. జి. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, ఎల్. ఆర్. ఈశ్వరి పాడారు.—ఛాయాగ్రహణం: ఎస్. ఎస్. లాల్, రిలీజు, సమర్పణ: శ్రీ పీటూరి, దర్శకత్వం: శ్రీ కె. ఎస్ ఆర్ దాస్.

ఈ చిత్రం ఆంధ్రలో జ్యోతి పిక్చర్స్ ద్వారాను, నైజాం ఉషా ఫిలిమ్స్ ద్వారాను, సీడెడ్ నటభారత్ ద్వారాను, సైమూర్ ద్వారానూ నవంబరు నెలలో విడుదల కానున్నది.

విజయవాడలో "రౌడీరాణి" దర్శకుడు

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అంతటా దిగ్విజయంగా నడుస్తున్న "రౌడీరాణి" దర్శకుడు శ్రీ కె. ఎస్. ఆర్. దాసు విజయవాడ వచ్చిన సందర్భంలో డిస్ట్రిబ్యూటర్స్ శ్రీ లక్ష్మీ ఫిలిమ్స్‌వారు హోటలు మనోరమలో పత్రికా ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. లక్ష్మీ ఫిలిమ్స్ మేనేజరు శ్రీ పీతారామయ్య ముఖ్యఅతిథిని పరిచయం చేశారు.

ఇంతవరకు పెక్కు జయప్రదమైన జానపద చిత్రాలకు దర్శకత్వం నిర్వహించిన శ్రీ కె. ఎస్. ఆర్. దాసు ఇప్పుడు సాంఘిక చిత్రాలకు కూడా దర్శకత్వంవహిస్తూ వుండడం విశేషం. శ్రీ దాసు పిరం ఎడిటింగ్ శాఖ నుంచి పైకి వచ్చారు. పిరం దర్శకునికి ఎడిటింగ్‌కూడా తెలిసివుండడంవల్ల వచ్చే ప్రయోజనం శ్రీ దాసు దర్శకత్వం వహించే చిత్రాల్లో ప్రస్ఫుటమౌతుంది.

శ్రీ ఈడ్పుగంటి లక్ష్మణరావు వందన సమర్పణ చేశారు.

రాతోం కా రాజా

తుప్పన కొండిలో రహస్య స్థావరం ఏర్పాటు చేసుకొన్న అరాచకవాదుల మతాన్ 100 ఏళ్ళనాటి అవార్కలి మందిర శిల్ప విగ్రహోపమాణకు నానాఅవే మందిరిని విడిచి మింగారు. ఇజదొంగ రాజాను ఈ పనికి ఆమె పురికొల్పింది. అతడు దానిని అపహరించి హత్యానంతరం కిచ్చి నకిలీ విగ్రహాన్ని పానాకిస్తాడు. దొంగిలనాయకుడు మోసం గ్రహించి అసలును ఎత్తుకుపోయి విగ్రహం యివ్వకపోతే అతనిను చంపేస్తామని బెదిరిస్తాడు.

ఆ విగ్రహాన్ని రాజారి దొంగలకిచ్చాడా? రాజా అతనిను రక్షించగలిగాడా? ఇంతకు ఆ విగ్రహం రహస్యమేమిటన్న ప్రశ్నలకు సమాధానమే రంగప్రొడక్షన్స్‌వారు రాజేష్‌సహకార దర్శకుడుగా ఈనుమన్ కలరీలో నిర్మించిన హిందీచిత్రం "రాతోంకా రాజా" ఇతివృత్తం.

దీపక్, న్యూపైండ్ వైశాలి రాజేంద్ర నాథ్, శత్రుఘ్నసిన్హా, హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ, ప్రవీణ్ పాల్, జీవన, గజానన్ జాగిరి దారేలు నటించిన ఈ చిత్రానికి రచన రాజేష్‌సహకార (డైరెక్టరు) పాటలు మజ్రూహ్ వ్రాయగా, ఆర్. డి. బర్మన్ సంగీతం సమకూర్చారు.

శ్రీ బాలాజీ పిక్చర్స్ ద్వారా ఈ నెల 13వ విడుదలవుతున్న చిత్రమిది.

విజయవాడలో సినిమాలు

[illegible]	రౌడీ-రాణి
సుందరకాండిరిం	కోడలు దిద్దిన కాపురం
అలంగారి	ఇద్దరు అమ్మాయిలు
[illegible]	దొంగరాముడు
లక్ష్మి	అల్లుడే మేనల్లుడు
[illegible]	ఎందు కుటుంబాల కథ
[illegible] హిందీ	చిలుముంటే మనుషులు లేరు
[illegible]	విచిత్ర వివాహం
[illegible]	శ్రీదేవి
[illegible]	గోపి
[illegible]	తిరిగి వంద్రుడు
[illegible]	శ్రీ లోవా
[illegible]	మా ఊరి మనుషులు
[illegible]	[illegible]
[illegible]	AFRICAN SAFARI
[illegible]	GRAND SLAM

చిత్రజ్యోతి

ఉత్తమ [illegible] చిత్రాలు నిర్మించడానికి "చిల్డ్రన్స్ ఫిలిం సొసైటి" యోచన

ఈ సంవత్సరంలో అయిదు కథా చిత్రాలను, మూడు చిన్నచిత్రాలను (షార్ట్ ఫిలిమ్స్), ఒక కార్టూన్ చిత్రాన్ని, నాలుగు పిల్లల చిత్రాల మోజైక్లను నిర్మించాలని "చిల్డ్రన్స్ ఫిలింసొసైటి" యోచిస్తున్నది.

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన "చిల్డ్రన్స్ ఫిలిమ్ సొసైటి 18వ వార్షికసమావేశంలో కేంద్ర మంత్రి శ్రీమతి సంజీవి కళవతి మాట్లాడుతూ పై సమాచారం తెలియజేశారు.

చిల్డ్రన్స్ ఫిలిమ్ సొసైటీచే నిర్మించబడిన పాత చిత్రాలనన్నింటిని తిరిగి 12 భారతీయ భాషలలో నిర్మించడానికి యత్నిస్తున్నట్టు కూడా ఆమె అధ్యక్షోపన్యాసంలో తెలియజేశారు.

పిల్లలను, యువకులను ఆకట్టుకునే మంచి చిత్రాలను తీయడానికి తమ సంస్థ చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నట్లు ఆమె తెలియజేశారు.

బాలల చిత్రాలను కావలసిన మంచి ఇతివృత్తాలను, కథలను సమకూర్చడంలో జాతీయ సహాయపరిశీలనమండలి దేశ చిత్ర నిర్మాతలకు 20 మంది ప్రముఖ కథా రచయితలు హామీ ఇచ్చినట్లు ఆమె తెలియజేశారు.

బాలల చిత్రాలను నిర్మించడంలో అందరి సహకారం పరిపూర్ణంగా కావాలని ప్రత్యేక ఆహ్వానితులుగా పిల్చేసిన కేంద్ర సమాచార, ప్రసారశాఖ స్టేట్ మంత్రి [illegible]

"అల్లుడే మేనల్లుడు"లో సత్యనారాయణ, కృష్ణ, మాధ్యకాంతం, నాగభూషణం, రాజబాబు

చిత్రసమీక్ష : అల్లుడే మేనల్లుడు

ప్రసాద్ అనే అమ్మాయి పిన్నమ్మ కూతురు లక్ష్మి అనే మీద పిల్లను ప్రేమించింది. తండ్రికి భయపడి పరాలక్ష్మి అనే అమ్మాయిని పెళ్ళాడుతాడు. అతని చెల్లెలు కమల కూడా ఒక పేదవాడిని ప్రేమించి తండ్రిని ఎక్కించి పెళ్ళిచేసుకున్నది తండ్రిరోయిన తరువాత చెల్లెలికోసం ప్రసాద్ వెతికిస్తాడు కాని అమె జాడ తెలియదు.

ఒక రోజున కమల తన పసిపాపతో అర్థరాత్రి ప్రాణపాయ స్థితిలో ప్రసాద్‌కు ఇంటిలో కనిపించి తుంది తనను అయిదేళ్ళ కొడుకు వున్నాడని. వాడికి కూడా మేనమామ కు మా మరదలిగా నే వివుమని పుట్టు మచ్చ వుంటుందని ప్రాసింది. చివరలో నిండు కోపం కయలుదేరిన ప్రసాద్‌కు అమె అమె భర్త మరిణించారని, వారి కుమారుడు చంద్రం ఎక్కడో పెరుగుతున్నాడని తెలిసింది. విరాతో తిరిగి వస్తాడు. మేనత్త కుమార్తుని అందికి తన కూతురు పరోక్ష విచ్చి పెళ్ళి చేయాలని అండి కోసం గాలిస్తూవుంటాడు.

కమల చనిపోతూ తన కొడుకును బావగారు సాంబయ్య, తోడికోడలు పార్వతమ్మ చేతులలో పెడుతుంది. వారు తమ సొంత కుమారుడు రంగన్నతో పాటు చంద్రాన్ని పెంచుతారు. రంగడు చెడుసహవాసాలు ఎటి చెడిపోయి, చంద్రం మీద చాడీలు చెబితే అతడిని సాంబయ్య ఇంటికి గెంటివేస్తాడు.

ఇకారుపాలైన చంద్రం మేనమామ కూతురు సరోజ నెల్లెరను దొంగదారినుంచి కాపాడి, అమె ప్రేమను, ఆమె తరి, సమ్యాలను పార్వతమ్మ అమీమానానికి పాత్రుడై వారి ఇంటిలో ఒక కుటుంబ కాడు. అతడెవరో వారికి తెలియదు.

ప్రసాద్ మొదట ప్రేమించిన లక్ష్మి చనిపోగా, అమె పెంపుడుడు సుందర పరాన్ని పోషిస్తున్నానే నెపంతో ప్రసాద్‌ను బాకీ పెయిరీ చేస్తున్న నాన్న అన్న రౌడీ చంద్రం బస్తీ చేయుతాడు. సుందర పరాసం కూడా తన తండ్రి ప్రసాద్ ఇంటికి వస్తాడు. అతని అసలు రహస్యాన్ని ప్రసాద్ ఎవ్వరికి చెప్పకుండా ఇంటిలోనే పెంచుకొంటాడు.

తెలుగులు వెళ్ళి పండుగ సర్వం రంగరికి రౌడీ నాన్నతో పరిచయం కాగా, అతడు దొంగల ముఠాలో చేరుతాడు. అతడే ప్రసాద్ మేనల్లుడని చెప్పి రౌడీ నాన్న అతని వీపుమీద దొంగ పులి మచ్చ వున్నదని ప్రసాద్ ఇంటికి ప్రవేశిస్తాడు. ప్రసాద్ చిక్కు అనుకొని, మేనల్లుడు దొరికాడని రాంగిపోయి మాకుమని అతని కిచ్చి వివాహం చేయాలని ప్రయత్నిస్తాడు.

ఈ సమయం జరుగుతుందా? చంద్రం తన మేనల్లుడని ప్రసాద్‌కు ఎలా తెలుస్తుంది? చివరికి ఏమి జరుగుతుంది?

ఈ చిత్రాన్ని జానపదాలను ప్రదర్శించిన దర్శకులు శ్రీ పి. పుల్లయ్య వ్యవస్థాపకులు శ్రీ పి. పుల్లయ్య వ్యవస్థాపకుడు వారి "అల్లుడే మేనల్లుడు" లో రసవత్తరంగా, తక్కువ పన్నెత్తో చిత్రించారు.

తమిడిపాటి రాధాకృష్ణ సంభాషణలు అడుగడుగునా గిలిగింతలు పెడతాయి. శంకర్ కూర్చిన సంగీతపు బాణీలు చిత్ర విజయానికి తోడ్పడతాయి. "ఆ చిల్లి వచ్చాడే పిల్లా నీన్నెంతో మెచ్చాడే" అన్న పాట పాపులర్ పాట. "పెళ్ళికూతురా రావమ్మ పెళ్ళి కుదిందీ" అనే పాట బాణీలు, చిత్రీకరణ ఆకర్షణీయంగా వున్నాయి.

చంద్రంగా కృష్ణ అమాయకుడుగానూ, విజయశీలుడుగానూ మంచి నటన చూపించాడు. సరోజగా విజయనిర్మల తన పాత్రకు న్యాయం చేకూర్చింది. ప్రసాద్‌గా నాగభూషణం తన పాత్రలోని అంతస్సంఘర్షణను, అభినయను చక్కగా పోషించాడు. రాజబాబు హాస్యం ఈ చిత్రంలో మరొక ప్రత్యేకత. పార్వతమ్మగా శాంతకుమారి తల్లిప్రేమకంటె పెంచిన ప్రేమ మిన్న అన్న సూక్తి అభినయంలో చక్కగా విదూషించింది. రంగన్నగా కృష్ణంరాజు, నాన్నగా సత్యనారాయణ, సోడాకొట్టు మరిదియ్యగా నేలాటి కాంతారావు, పిసాలాడిగా సూర్యకాంతం తమ పాత్రలకు న్యాయం చకూర్చారు. చిన్న చంద్రంగా కొంచెంసేపే కనిపించినా దేవి ప్రభ్యోజీ నటన ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

సన్నివేశ, ప్రణయం, పైటింగ్, హాస్యం పుష్కలంగా వున్న ఈ చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనటంలో సందేహం లేదు. ఈ చిత్రం డిస్ట్రిబ్యూటర్స్ ప్రదర్శన.

తుర్ల పాణి

హరికృష్ణా ఫిలిమ్స్

తొలిగా "మెరుపువీరుడు" దర్శకత్వం చేసిన శ్రీ వి. హరివారాయణ దర్శకత్వంలో "హరికృష్ణా ఫిలిమ్స్" బ్యానరీపై నిర్మాత శ్రీ వి. కృష్ణమూర్తి, ఒక సస్పెన్స్ థ్రిల్లరి చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లరి నవలా రచయిత శ్రీ కొమ్మూరి సాంబశివరావు ఇదు చిత్రరంగానికి. అటు ప్రేక్షకరంగానికి ప్రత్యేకమంగా పరిచయం కాబోవడం ఒక ప్రత్యేక కాకర్షణ, ఈయన రచించిన "పట్టుకుంటే లక్ష" నవలాధారమే ఈ చిత్రమూలకథ.

ఇటీవల విజయాగార్డెన్స్‌లో సంగీత దర్శకులు శ్రీ పుంటపాల అర్జున్‌రావు దాశరథి వ్రాసిన "ఉలికి ఎదితాపేల బిరిబిరోతాచేలా నీ తోడై నేనుంటాను... నీలో మార్పు తెస్తాను... నీ ఎగవాడెరుగున్న నేనే అణచివేస్తాను" అనే పాటను ప్లేబాక్ తానకిపాడగా రికార్డు చేయబడింది. విజయదశమినాడు హైదరాబాదులో భరణీ స్టూడియోలో షూటింగు ప్రారంభమైనది. అక్టోబర్ పదినుంచి ఇరవై ఎనిమిదవ తేదీవరకూ రెగ్యులరీ షూటింగు జరిగింది.

కృష్ణ, నాగభూషణం, సత్యనారాయణ, భూపాళి, పి. జె. శర్మ, కె. వి. నాగేశ్వరరావు (ఇల్లాలు)మిసరి మద్రాసు... ఇంకా విజయలలిత. ఉదయచంద్రిక, పంద్యారాణి మొదలగు నటీనటులతో పాటు (మరో ప్రముఖ నటి ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

సన్నివేశ, ప్రణయం, ఫైటింగ్, హాస్యం పుష్కలంగా వున్న ఈ చిత్రం ఎనిమిదవ తేదీవరకూ రెగ్యులరీ షూటింగు జరిగింది.

కృష్ణ, నాగభూషణం, సత్యనారాయణ, భూపాళి, పి. జె. శర్మ, కె. వి. నాగేశ్వరరావు (ఇల్లాలు)మిసరి మద్రాసు... ఇంకా విజయలలిత. ఉదయచంద్రిక, పంద్యారాణి మొదలగు నటీనటులతో పాటు (మరో ప్రముఖ నటి ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

సన్నివేశ, ప్రణయం, ఫైటింగ్, హాస్యం పుష్కలంగా వున్న ఈ చిత్రం



"రెండు కుటుంబాల కథ"లో జానకి, ప్రభాకరరెడ్డి

చిత్రసమీక్ష : "రెండు కుటుంబాల కథ"

పర్యవసాన, ధనానికి విలువ సంపూర్ణ జరుగుతూనే వుంటుంది. ఈ సంపూర్ణలో రసం తాత్కాలికంగా గెలిచినట్లు కనిపించినా అంతిమ విజయం మమతదే. ఈ కథనాన్ని గిరిధర్ (ప్రొడ్యూసర్) నిర్మాత శ్రీ ఎస్. గాంధి యువదర్శకులు శ్రీ పాలగిరి శివరావు దర్శకత్వంలో నిర్మించిన "రెండు కుటుంబాల కథ" మరొకసారి గుర్తుచేస్తుంది. ఇది శ్రీమతి వ్యక్తిగత జీవితాలను రచించిన "వారధి" నవల ఆధారంగా నిర్మించిన చిత్రమని అందరికీ తెలిసినదే.

శివయ్య కామాక్షి అనే పేద దంపతులు. కామాక్షి ఎంత అత్తదుపోతూ తన కొడుకు రాజును కామాక్షికి అప్పజెప్పుతుంది. అతడి తన సొంత కడుపుబిడ్డ మీద కన్నా గొప్పగా చూచు అంటూనే కామాక్షి పనిపోయిన పిమ్మట అతనిని [illegible] చేస్తుంది.

ఆమెకన్నని మాట ప్రకారం "రాజా" రాజాను పోషిస్తుంటే పెంచుతూవుంటుంది. పరిగా చదువుకుంటేనే తనను పెంచి పోషించిన కామాక్షి శివరింపని రాజా బాగా చదువుకుని ఇంజనీరు అవుతాడు.

ఇంతలో మరో ప్రముఖ "రాజా" రాజాను ప్రాణప్రదంగా

ప్రకటన

కింగ్‌జార్జి ఆస్పత్రి, విశాఖపట్టణంలోని సీ మీలాండ్రీలో మెకానిక్ చార్జిమెన్ కాళ్ళతో ఉద్యోగమునకు దరఖాస్తులు కోరబడు చున్నవి. జీతము స్కేలు: రు. 125.8-205-9-250 మరియు రూల్సు ప్రకారము అనుమతించబడు అలవెన్సులు.

ప్రభుత్వం నియామకము ఇంటర్వ్యూ జరుగును. అయితే పిలవకు కొందరిని అభ్యర్థి వంతత్తికరమైనచో ఆ తర్వాత రెఫ్యూలరి పద్ధతిపై నియామకము జరుగును.

దిగువ పరకటు సంతృప్తికరంగా దరఖాస్తుదారు కలిగియుండాలి.

1) ప్రభుత్వ ఇన్‌స్టిట్యూషన్ యొక్క యల్. యం. ఇ. డిప్లొమా
2) డిప్లొమా పొందిన తర్వాత 3 సంవత్సరములకు తక్కువ కాకుండా వర్క్‌షాపులో ప్రత్యక్ష నుభవము కలిగియుండాలి
3) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునే గ్రాంటు చేయబడిన వస్త్రశాల సీమ్ ఇంజను డ్రైవర్సు కాంపిటెన్సి సర్టిఫికేటు
4) సీమ్ లాండ్రీలో ప్రత్యేక పని విధానము
5) 30 సంవత్సరములు వయస్సు పైబడి వుండరాదు.

ప్రతి దరఖాస్తుదారు ప్రభుత్వ ట్రెజరీలో రు. 10/-లు xxiii – Medical-Miscellaneous"కు జమచేసి నదిగా దాఖలుపరచాలి. ఒకసారి కట్టిన పీజు ఎటువంటి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

వ్యక్తిగత చిరునామా కలిగి, తగిన పోస్టేజి పొందుపరచి అంటించిన కవరు అభ్యర్థనతో పాటు తమ మాపరింటెండెంటు కింగ్‌జార్జి హాస్పిటల్, విశాఖపట్టణం వారి నుండి దరఖాస్తు ఫారము ఇన్‌స్ట్రక్షన్స్ పొందవచ్చును. స్టాంపు అంటించిన, స్వంత చిరునామా కలిగిన కవరు పంపకున్నచో దరఖాస్తు పరిశీలింపబడదు. దరఖాస్తు ఫారముల కొరకు పంపకోవలె అభ్యర్థన 20.11.1970 తేదీకా గా అవేమకు చేరాలి.

మాపరింటెండెంటు

వరీక్షత ప్రకటనలు

పుస్తకములు

గ్రంథకర్తగారి పాటలో, నూతనముగా ప్రచురణ చేయబడిన గ్రామకరణం అండ్ [illegible] పరీక్ష పుస్తకములకు : బాలిమర్ [illegible] ఆంధ్ర పేజు-కవలైమ [illegible] అని వ్రాయండి.

ప్రకటన

ఆంధ్ర ఆయుర్వేద పరిషత్,
విజయవాడ-3.

పత్రముగా చేయుటకు ఆఖరు తేదీ 30-11-70. కార్యత్వ దినము రు 2-00లు. గడువులోగా పంపినవారు మాత్రమే డిసెంబర్ 1971 జనవరి మొదటి వారములో జరుగు పరీక్షలలో పాల్గొనుటకు అర్హులగుదురు.

సమిష్టిలేటి కృష్ణమూర్తి, కన్వీనర్,
ఆంధ్ర ఆయుర్వేద పరిషత్,
విజయవాడ-3.

వేలం ప్రకటన

మూరా॥ శ్రీ యలమంచిలి P D M కొమార్.

Os 185/1969 Ep 254/70

DHr. K V. పూర్వనారాయణగారు Jor తోట అప్పలనాయుడు S/o చెల్లయ్య నాయుడు సాదరణాల పై నంబరు అమలు జరిగే రాలు పరుగు కమిత్తం Jor కాల్కూ యలమంచిలి తాలూకా రికార్డు గ్రామం కాల్కూ పట్టా నెం 270 లు సర్వే నెం. 122/1 లు యందలి పడి అనే పేరుగల ఎ 11.22 క్లు = 1-708 హెక్టార్లు పర్యి తగిన పూర్వీకు పట్టాం భూమిని ప్రైకోర్టు వారి పరుగు తే 21.12.70వ తేదిన పగలు 11 గంటలకు వేలం జరుపబడునుగాన పలువురు హాజరయి పాడుకోవలె తదితరవివరములు DHr లందు Advocate గారివద్దను రెండు కోపరెట్.

Tax Rs 50/

1. I.L. Act (సెక్షన్ 1500/- కింద నెం. 5 సంవత్సరములలో తిరిగి చెల్లించు 6-7-69 వ గవర్నమెంటువారికి Jor చెల్లింపవలసిన కరణ అలాగు 1770-0 ఏ తేదీ వారికి రు 1000/- లు బాకీ పడ్డది. అయితే Jor ప్రకారం పై బాకీ రూ. 700/- లు మాత్రం వున్నది.

Free or encumbrance

DHr's value	Rs	6000/-
Amins value	Rs	8440/-
Court value	Rs	10,000/-

పరుగు పై కార్యక్రమము తేదీ

కె. సోమసుందరం
రిసీవర్, అత్తిలి.

గూఢచారి ఉపగ్రహం

అమెరికాచే ప్రయోగం

కేప్‌కెనడీ, నవంబర్ 6— సోవియెట్ యూనియన్‌గాని, చైనాగాని మిసైల్ దాడికురుపుతాయేమోనని ఒక కంట కనిపెట్టివుంటే ఒక కొత్త గూఢచారి ఉపగ్రహాన్ని అమెరికా నేడు అంతరిక్షంలోకి ప్రయోగించింది.

నేటి తెల్లవారుఝామున (భారత కాలమానం ప్రకారం సాయంత్రం 4-02 నిమిషాలకు) టైటన్ కె సి. రాకెటు ద్వారా చుక్కలు నిండిన ఆకాశంలోకి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు.

ప్రమాదకరదేశంవారు దాని ని అత్యంత రహస్యంగా జరపాలను కున్నారు. అయితే ఇక్కడికి 160 కిలోమీటర్లకు కూడా ఇది కనిపించింది. రాకెటు ప్రేలిన శబ్దానికి నాలుగుమైళ్ళ దూరంలోని కోకోబీచ్ వాసులు నిద్ర మేల్కొన్నారు.

అస్సాం రాజధాని బ్రహ్మపుత్ర లోయకు మారుతుందా ?

షిల్లాంగ్, నవంబర్ 6— అస్సాం రాజధానిని ఇక్కడ నుంచి బ్రహ్మపుత్ర లోయకు మార్చితే మంచిదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ మహేంద్ర మోహన్ చౌధురి అభిప్రాయపడుతున్నారు.

అయితే ఈ విషయమై ఎటి నిర్ణయం ఇంకా చేయలేదని ఆయన పత్రికలవారితో నేడు చెప్పారు. 'పరిపాలన ప్రజలకు అందుబాటులో వుండా''లని ఆయన అన్నారు.

శ్రీ జి. డి. ఘోస్లాపై ఘెరావ్

నేతాజీ అదృశ్యంపై విచారణ గడువును పెంచాలని కోరుతూ

కలకత్తా నవంబర్ 6—పశ్చిమబంగ ప్రభుత్వానికి తనంత తానుగా ముందుకువచ్చిన శ్రీ ఎస్. ఎమ్. గోస్వామి సాక్ష్యాన్ని తీసుకొనడానికి విచారణ గడువును పొడిగించాలని కోరుతూ కొందరు నేతాజీ దర్యాప్తు కమిషన్ చెయిర్మన్ శ్రీ జి. డి. ఘోస్లాను అరగంటపాటు ఆయన కారులోనే ఘెరావ్ చేశారు.

కలకత్తాలో తిరిగి అల్లర్లు

నక్సలైట్స్‌చే సి.ఐ.డి. ఉద్యోగి హత్య

కలకత్తా, నవంబర్ 6— నక్సలైట్స్ నేడు నగరంలో స్పెషల్ బ్రాంచి పోలీసు కానిస్టేబిల్‌ను ఒకరిని కత్తితో పొడిచి చంపారు. ఒక పోస్టాఫీసును ధ్వంసంచేసి, రెండు విద్యా సంస్థలపై దాడులు జరిపారు.

నక్సలైట్స్ దాడులు దాడులను నిరోధించడానికి పోలీసులు మూడుచోట్ల కాల్పులు జరిపారు. కాల్పులలో ఎవరూ గాయపడలేదు.

అబ్ద్ బత్తా అనే కానిస్టేబిల్‌ను దుండగులు వెంటపడి తరిమి ఒక ఇంటిలో దాగుకొనివుండగా బయటనున్నవారితో కత్తితో పొడిచారు.

ఈయనతో ఇంతవరకు నగరంలో హత్య చేయబడిన పోలీసు అధికారులు 12 మంది అయారు.

ఎనిమిది మంది నక్సలైట్స్ కాలీచరణ్ ఘోష్ రోడ్డులోని పోస్టాఫీసుపై దాడులలో దాడి చేశారని, ఉద్యోగులను బెదిరించి, పర్సిబర్‌ను ధ్వంసంచేసి ఆఫీస్ రికార్డులను దగ్ధంచేశారని పోలీసులు చెప్పారు.

కర్ఫ్యూ విధింపు

హౌరా జిల్లా తర్పి, శివపూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలోముందు జాగ్రత్తదృష్ట్యా ఎనిమిది గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

విజయవాడలో జాతీయ పొదుపు ఉద్యమ సలహా సంఘం సమావేశంలో ప్రసంగిస్తున్న "పద్మశ్రీ" ఎన్. టి. రామారావు. సంఘం అధ్యక్షులు శ్రీ ఎ వెంకటేశ్వరరావు, శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య, శ్రీ అక్కల కోటయ్య ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు

ముదురుపాకాన పడిన బీహార్ సంక్షోభం

శ్రీ దరోగారాయ్‌ని గద్దెదించడం వినా మార్గం లేదని తిరుగుబాటువర్గం పట్టుదల

పాత కాంగ్రెసుకు వున్న అవకాశాలు చూసి ఆందోళన

న్యూఢిల్లీ, నవంబర్ 6— ఈ వారం మొదట్లో ప్రధానితోను, తదితర నాయకులతోను బీహార్ కొత్త కాంగ్రెసు నాయకులు సుదీర్ఘ చర్చలు జరిపినప్పటికీ, శ్రీ దరోగ ప్రసాద్‌రాయ్‌ను ముఖ్యమంత్రి పదవినుంచి తొలగించడానికి ఉద్యమించిన సంక్షోభానికి పరిష్కారమార్గం కనుచూపుమేరలో లేదని కాంతా ఎరిణామాలు రుజువు చేస్తున్నాయి.

పాత నాయకులిగా శ్రీ దరోగారాయ్‌ను వెంటనే తొలగించాలన్న తమ కోర్కెపై ఎలాటి రాజీకి తాము అంగీకరించ లేదని బీహార్ కొత్త కాంగ్రెస్ శాసనసభ్య పార్టీలో తిరుగుబాటు వర్గంనాయకులు నేడు స్పష్టం చేశారు.

శ్రీ దరోగారాయ్‌ను తొలగించడమొక్కటే కేంద్రం సమర్థనాలకు, రాష్ట్రంలో పార్టీ ప్రయోజనాలకు మేలు చేకూర్చగలదని వారు చెప్పారు.

జగ్‌జీవన్‌రామ్ పైఖరి

ఇది ఇలావుండగా, పార్టీ అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ పత్రికలవారితో నేటి పాయంత్రం మాట్లాడుతూ, రాష్ట్ర బాధ్యతల్వాలో మార్పు రావలసిన అవసరం లేదని చెప్పారు

తిరుగుబాటువర్గం నాయకుని ప్రకటన

శ్రీ దరోగా ప్రసాద్ రాయ్‌ను ముఖ్యమంత్రి పదవినుంచి తొలగించడం మినహా తమకు ఏమీ సంతృప్తి కలిగించదని బీహార్ కొత్త కాంగ్రెసులోని తిరుగుబాటువర్గం ప్రముఖ నాయకుడు శ్రీ విద్యాకర్ కవి నేడు ప్రకటించారు.

పార్టీ ప్రయోజనాల దృష్ట్యా ఈ తీవ్ర చర్య గైకొనకతప్పదని ఆయన ప్రధాన మంత్రికి స్పష్టంచేశారు

మరొకవ్యక్తి ముఖ్యమంత్రిగా బీహార్‌లో కొత్త కాంగ్రెస్ ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరచగలదని 13 మంది తిరుగుబాటువర్గం నాయకులు ప్రధానికి తెలియజేశారు. ఇలాఅయితేనే, రాష్ట్రం రాష్ట్రపతి పాలన క్రిందనుగాని, లేదా ప్రతిపక్ష కాంగ్రెస్, దాని సహకారుల చేతులలోనికి గాని పోకుండ ప్రమాదం తప్పుకుంటుందని శ్రీ కవి అన్నారు.

అయితే తిరుగుబాటువర్గానికి ముఖ్యమంత్రి శ్రీ రాయ్‌కు మధ్యవర్తిత్వ సంధానాలు జరపడమే ప్రస్తుత సంక్షోభం పరిష్కారానికి మార్గమని కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు భావిస్తున్నది.

ఆకాశవాణి

సోమవారం నవంబరు 9

విజయవాడ

ఉ॥ 6.00 వందేమాతరం. సుప్రభాతం, 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ప్రాంతీయసంగీతం. 7.30 సంస్కృత పాఠం, 7.45 సంగీత క్షణ, 8.00 హిందీలో వార్తలు, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 హైదరాబాద్ వలె. మా॥ 11.45 ఉన్నత పాఠశాలకు. 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 చిత్రతరంగిణి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 పనిడిపంటలు. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 5.55 సాంఘిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6.30 చిత్రతరంగిణి. 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు, 7.45 యువభారతి. 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 ఉభయ కుశలోపరి, 8.30 కానవని గేయాలు. 9.45 రవమణి, 10.35 జన గణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6.25 వందేమాతరం. 6.30 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 భక్తిగీతాలు, 7.30 సంస్కృతపాఠం, 7.45 పంక్తిరసం. 8.15 ఆంగ్లంలో వార్తలు. మా॥ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 ప్రసార విశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం. 6.30 గ్రామసీమలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పెలుగుబాట. 8.10 చిత్రసీమ, 8.30 లలితసంగీతం. 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 పికానతరంగిణి, 9.30 కానవని గేయాలు, 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిగీత్, మా॥ 2.00 శాస్త్రీయ సంగీత్, 2.10 ఉర్దూలో వార్తలు, 4.20 విలయ విద్యాసుధ రా॥ 8 45 హిందీలో వార్తలు. 9.00 చిత్రవిథి సే. 9.15 ఉర్దూలో వార్తలు 10.30 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు బి

6.55 వందేమాతరం, మంగళధ్వని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ఇళైక్కోలం. 8.15 ఆంగ్లంలో వార్తలు 1.50 ఆంగ్లంలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.30 కవితిక. 7.15 ఇలయ భారతం, 8.15 రేడియో న్యూస్ రీల్ 8.25 సినిమా పాటిక, 10.20 ఆంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన ప్రసారసమాప్తి.

కొత్త కాంగ్రెసు ప్రమాదకరం ధోరణి

శ్రీ అశోకమెహతా విమర్శ

నాగపూర్, నవంబర్ 6— దేశానికి హానికరమైన పద్ధతులలో కొత్త కాంగ్రెస్ విధానాలు వున్నాయని శ్రీ మెహతా విమర్శించారు. రాజకీయ సర్దుబాట్లు యుగంపైపుగా దేశం జరుగుతున్నదని, ఈ దశలో ప్రత్యేకత ఎకటించుకోవలసి రాజకీయ పార్టీ అంటూ వుండరోదని శ్రీ మెహతాఅన్నారు. మిశ్రమ ప్రభుత్వాలకు అవకాశం యిస్తూ పార్టీల ప్రత్యేకతలు ప్రమాదంగా అంతరిస్తాయని ఆయన అన్నారు.

శ్రీ నిజలింగప్ప సారథ్యంలో పాతకాంగ్రెస్ అధ్యక్షులు ఎవరు కానున్నారు అని ప్రశ్నించగా, నవ్వే జనరల్ ఎన్నికలు అయేవరకు యథాతథత్వంలో మార్పు వుండదని ఆయన తెలిపారు

తెలంగాణా సమస్య

ప్రజలపై అతిప్రాయోగాలను దుర్వినియోగపరచి తెలంగాణా సమస్య నివారణకు కూడా వాస్తవం ఇదేనని శ్రీ మెహతా అన్నారు.

తెలంగాణా సమస్యపై ఇంకా ప్రజాభిప్రాయం ఒక స్పష్టమైన రూపం తీసుకొనలేదని తన వ్యక్తిగత అభిప్రాయమని శ్రీ మెహతా చెప్పారు. ప్రత్యేక తెలంగాణా విషయంపై ఆసక్తి ప్రబలించిగాని, ఆ విషయమై పూర్తి లోతుపాతులు తన కింకా తెలియదని అన్నారు.

మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు వివాదం గురించి ప్రస్తావిస్తూ, దానిని సుప్రీంకోర్టుకు నివేదించవచ్చునని సూచించారు

అధికార కాంగ్రెస్ వారణాసి మహాసభలు

వాయిదా పడవచ్చునట

న్యూఢిల్లీ, నవంబర్ 6— అధికార కాంగ్రెస్ జనవరిలో వారణాసిలో జరిగే ప్లీనరీ సమావేశాలు 15, 20 రోజులు వాయిదా పడవచ్చునని తెలుస్తున్నది.

అయితే ఈ మహాసభలు ఫిబ్రవరిలో పార్లమెంటు బడ్జెటు సమావేశాలకు ముందే జరుగుతాయని శ్రీ జగజీవన్‌రామ్ పత్రికా విలేకరులతో చెప్పారు.

పి. సి. సి. ఎన్నికలు వాయిదా వేయాలని కోరుతూ పలు ప్రాంతాలనుంచి సూచనలు వస్తున్నాయని, అందువల్ల పి. సి. సి. అధ్యక్షుల ఎన్నిక కూడా వాయిదాపడవచ్చునని ఆయన చెప్పారు.

నగర జూనియర్ కాలేజీ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

హైదరాబాద్, నవంబర్ 7— భారత రెడ్‌క్రాస్ సంస్థ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర సమితి నగర శాఖ నగరంలోని 10 తరగతి జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థులకోసం (మొత్తం రెడ్‌క్రాస్ సంస్థ చరిత్రకు) ఈ నెల తొమ్మిదవ తేదీ నాటి 11 గంటలనుంచి సాయంత్రం అయిదు గంటల వరకు ఇక్కడ వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నది.

మృత్యుంజయపురం రైతులకు పట్టాలు

మంజూరు చేయాలని ప్రభుత్వానికి సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 7— 25 సంవత్సరాలకుపైగా గుంటూరు జిల్లా పేరుకొండ తాలూకా మృత్యుంజయపురంలోని మూడు జిల్లాల రైతుల సంఘం సభ్యులు 11 వందల ఎకరాల మెట్ట భూమిలో సేద్యం చేస్తూ వున్నారని, వారికి పట్టాలను మంజూరు చేయవలసిందని ప్రభుత్వానికి కార్మికుల సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఆ సంఘం 1943 లో ఏర్పడింది.

1943 లో సంయుక్త మద్రాసు ప్రభుత్వం పది సంవత్సరాలు కౌలు కు భూమిని మంజూరు చేసింది. అప్పటినుంచి ప్రభుత్వం ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం కౌలును పొడిగిస్తూనే వున్నది. అయితే కడచిన సంవత్సరం ముగిసిన కౌలు గడువును పొడిగించనందువల్ల 300 కుటుంబాలకు వ్యవసాయపు పనులు పోయినట్లయినవి ఆ సంఘం ప్రభుత్వానికి వివరించింది.

సంఘం సభ్యులకు పట్టాలను మంజూరు చేయవలసిందని కోరుతూ సంఘం జనరల్ బాడీ ఇటీవల సమావేశపై తీర్మానించినట్టు అధ్యక్షుడు శ్రీ జె సోమయ్య తెలియజేశారు.

"బెంగాల్‌లో ప్రజా స్వామ్య ప్రభుత్వం స్థాపన"

పాత కాంగ్రెస్ విజ్ఞప్తి

కలకత్తా నవంబర్ 6— భారతదేశ విభజన. స్వాతంత్ర్యం ప్రయోజనాల దృష్ట్యా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ప్రజాస్వామిక ప్రభుత్వం స్థాపనకు నిర్బంధమైన ప్రయత్నాలు జరపాలని పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ పాత కాంగ్రెస్ నేడు సోవియట్, ప్రజాస్వామిక, సెక్యులర్ శక్తులకు విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తుండర్ కార్యవర్గం సమావేశానంతరం మాట్లాడుతూ, కమ్యూనిస్టు అనుకూల దోరణిని జాతీయ ప్రజాస్వామ్య శక్తులు విడనాడితే వచ్చే మధ్యంతరం ఎన్నికలలో సీట్ల సర్దుబాటు సమస్యను పాత కాంగ్రెస్ పరిశీలిస్తుందని చెప్పారు.

భారత విదేశాంగశాఖ అధికారికి హానోయ్ ఆహ్వానం

న్యూఢిల్లీ, నవంబర్ 6— ఉత్తర వియత్నాం సందర్శించిన వలసిందిగా భారత విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎరిక్ గాన్‌సాల్వేస్‌ను హానోయ్ ప్రభుత్వం ఆహ్వానించింది విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

చిట్ టెండరు నోటీసు

నెం. 25694-D3-60 Dt. 2-11-70

నీలువేసిన పెండిళ్లు ఈ క్రింద తెలుపబడిన పనికి మొదటి, రెండవ మరియు మూడవ తరగతికి చెందిన రిజిష్టరు కంట్రాక్టర్ల వద్దనుండి శ్రీ కాకినాడ రహదార్లు, భవనముల శాఖ సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసునందు ది 22-12-70 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు తీసుకొనబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం 3-30 గంటలకు పెండిళ్లు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ధరావతు సొమ్ము	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి డబ్ల్యు. డి. (ఆర్ & బి)	పెండిళ్లు పెట్టుట ఖరీదు సేల్సు టాక్సుతో సహా	పని పూర్తి చేయు కాలము
		రూ.		రూ.	
1.	విశాఖపట్టణము వద్ద మద్రాసు కలకత్తా రోడు నేషనల్ హైవేను 5 డైవరసీ రోడ్డు కి. మీ. 8.665 నుండి 18.560 వరకు కలవరులు కటుటకు	25,000	విశాఖ పట్టణము	108	ఇరు వది నాలుగు మాసములు

పెండిళ్లు పారములు దరఖాస్తులకొరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. (ఆర్ అండ్ బి) కాకినాడ సర్కిలు. కాకినాడ వారికి పెండిళ్లు పెట్టుట ఖరీదు "III Other Remittances" ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) విశాఖపట్టణము వారి ఎకౌంటుకు చెల్లించిన చలానాతో జతపరచి 10-12-70 సాయంత్రము 5 గంటల లోపున చేరునట్లు పంపవలయును.

పెండిళ్లు పెట్టుట 14-12-70 నుండి 20-12-70 వరకు ఇవ్వబడును. పెండిళ్లు పెట్టుటను పోస్టుద్వారా పంపబడవు. అందువలన కంట్రాక్టర్లు పెట్టుటను ఈ ఆఫీసునందు తీసుకొనవలెను.

(సం) సయ్యద్ బాబ్జా మొహియుద్దీన్
సూపరింటెండింగు ఇంజనీర్ (ఆర్ అండ్ బి)
కాకినాడ సర్కిల్, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ

చిట్ టెండరు నోటీసు

నెం. 25694-D 3-60 Dt. 4-11-1970

నీలువేసిన పెండిళ్లు ఈ క్రింద నుదహరించిన పనులకు రిజిష్టర్డు కంట్రాక్టర్ వద్దనుండి శ్రీ రహదార్లు మరియు భవనముల శాఖ సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసునందు 16-12-1970 బుధవారము మధ్యాహ్నము 3-00 గంటల వరకు తీసుకొనబడును. మరియు అదే రోజున మధ్యాహ్నము 3-30 గంటలకు పెండిళ్లు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ప్రదేశము దరావతు సొమ్ము	ధరావతు సొమ్ము ఎవరి శాఖకు జమకట్టవలసినది	పెండిళ్లు పెట్టుట ఖరీదు అమ్ముకం వన్నుతో	పని పూర్తి చేయు కాలము
		రూ.		రూ.	
1.	నేషనల్ హైవే నెం. 5 విశాఖపట్నం-భువనేశ్వరం రోడు కి.మీ. 148.0 నుండి కి.మీ. 150.0 (మైలు 88/0 నుండి మైలు 88/0) వరకు పెవెల్ క్రమరిమ్మతులు చేయుట	7,600	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి) శ్రీకాకుళం	61.50	నంబరు మాసములు
2.	నేషనల్ హైవే నెం. 5, విశాఖపట్నం-భువనేశ్వరం రోడ్డు కి.మీ. 169.6 నుండి కి.మీ. 171.6 (మైలు 106/5 నుండి మైలు 107/6) వరకు పెవెల్ క్రమరిమ్మతులు చేయుట	1,800	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. (ఆర్ అండ్ బి) శ్రీకాకుళం	61.50	ఆరు మాసములు
3.	నేషనల్ హైవే నెం. 5, విశాఖపట్నం-భువనేశ్వరం రోడ్డు కి.మీ. 188.0 నుండి కి.మీ. 191.0 (మైలు 607/8 నుండి మైలు 609/6) వరకు పెవెల్ క్రమరిమ్మతులు చేయుటకు	2,800	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. (ఆర్.అండ్ బి) శ్రీకాకుళం	61.50	తొమ్మిది మాసములు

పెండిళ్లు పారములు కొరకు దరఖాస్తులను, సూపరింటెండింగు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. (ఆర్ అండ్ బి) కాకినాడ సర్కిలు, కాకినాడ వారికి పెండిళ్లు పెట్టుట ఖరీదు III Other Remittances ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. ఆర్ అండ్ బి శ్రీకాకుళం వారి ఎకౌంటుకు చెల్లించిన చలానాతో జతపరచి 2-12-70 సాయంత్రము 5-00 గంటలలోపున చేరునట్లు పంపవలయును.

పెండిళ్లు పారములు 8-12-70 తేదీ నుండి 14-12-70 తేదీ వరకు ఇవ్వబడును.

పెండిళ్లు పారములు కొరకు ద్వారా పంపబడవు అందువలన కంట్రాక్టర్లు పెండిళ్లు పారములను ఈ ఆఫీసునందే తీసుకొనవలెను.

(సం) సయ్యద్ బాబ్జామొహియుద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు రహదార్లు, భవనముల శాఖ, కాకినాడ.

71-72 రాష్ట్రాల వార్షిక ముసాయిదా ప్రణాళికలు

పెళ్ళ్ రాష్ట్రాలు ఇప్పటికి పూర్తి చేయలేదట

న్యూఢిల్లీ, నవంబరు 7— 1971-72 వార్షిక ముసాయిదా ప్రణాళికను కొద్ది రాష్ట్రాలు మాత్రమే రూపొందించాయి రాష్ట్రాల వార్షిక ప్రణాళికలకు తుదిరూపం ఇవ్వడానికి ప్రణాళికా సంఘం ఆయా రాష్ట్రాల ప్రతినిధులతో సంప్రతింపుల కార్యక్రమాన్ని నడిపించవలసి వుంది.

కడచిన నెలాఖరు లోపుగానే వార్షిక ప్రణాళిక ముసాయిదాను ఎంపవలసిందిగా రాష్ట్రాలను ప్రణాళిక సంఘం కోరింది. వార్షిక ప్రణాళికను రూపొందించేందుకు అవసరమైన మార్గదర్శక సూత్రాలను కూడా ప్రణాళికాసంఘం రాష్ట్రాలకు తెలియచేసింది.

1969-70, 1970-71 లో రాష్ట్రాలు అనుమతించిన ప్రణాళికలను పరిశీలిస్తే కొన్ని రంగాలలో లక్ష్యాలను సాధించడంలో వివరమైనటు వెల్లడియింది. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలలో అనుకొన్న లక్ష్యాలను సాధించడంలో 'కవలమయ్యారు. ప్రస్తుత వార్షిక ప్రణాళికలోకూడా వివరంగాల మధ్య కేటాయింపులలో "అసమానతలు" కొనసాగుతున్నాయి

ప్రస్తుత వార్షిక ప్రణాళికా కాలంలో అదనపు పనులు పనులకరణకు రాష్ట్రాలు చేసిన లాగ్దానాలను నెరవేర్చు కొనకపోవడం ప్రణాళికా సంఘానికి ఆందోళనకరంగా వుంది.

రాష్ట్రాలు ప్రణాళికా లక్ష్యాలను మరింత సమర్థంగా కార్యరూపంలో పెట్టవలసి వుంది. ఎన్నికల ఖర్చులు వివిధ లక్ష్యం వారసుడు అరిగే కృషిని అంతరా పెయాలని ప్రణాళికా సంఘం రాష్ట్రాలకు సూచించింది

పెక్కు రాష్ట్రాలలో ప్రణాళిక ఖాతాలో తగినంత నిల్వంటే లేదని 1971.72 లో ఈ లోపాన్ని పరిష్కరించడానికి చర్యలు కొనవలసి ప్రణాళికాసంఘం సూచించింది.

వార్షిక ప్రణాళిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని 1971-72 వార్షిక ప్రణాళికను సిద్ధం చేయాలని దాని పైచే మొత్తం నాల్గవ ప్రణాళిక ధనిక్యం ఆధారపడి వుందని పేర్కొనడం జరిగింది.

నిజామాబాదు జిల్లాలో క్వార్ట్ నిల్వలు

కాకినాడ రేవు నుంచి జపాన్‌కు ఎగుమతి ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ నవంబరు 7— "మెటార్స్ విలేజ్ ఫెరో సిలికన్ ఉత్పత్తికి ఇంధనాలు ఉపయోగపడే క్వార్ట్ (దిమ్ము) బిలిట్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని నిజామాబాదులోనే లభిస్తాయని కాకినాడ రేవు అధికారి కిష్టప్ప ఎం. సత్యానందం ఇక్కడ తెలియ చేశారు.

భారతదేశంనుంచి మొదటిసారిగా విదేశాలకు ఎగుమతి చేయడానికి ఏర్పాట్లు జరిగాయని అయన చెప్పాడు.

కాకినాడ రేవుద్వారా ఎటా సుమారు లక్ష టన్నుల మేరకు ఈ ఖనిజాన్ని జపాన్‌కు ఎగుమతిచేసే అవకాశమున్నట్లు కిష్టప్ప సత్యానందం పేర్కొన్నారు.

జపాన్‌కు క్వార్ట్ నిల్వలను తీసుకొని వెళ్లడానికి ఒక నౌక ఇక్కడికి రప్పించడం జరిగిందనీ దాని ద్వారా ఎగుమతి ప్రారంభమైనదనీ, అయన చెప్పాడు. నిజామాబాదు చెందిన పత్యుద్ అల్లాప్ హుసేన్ అధ్యక్షుడు క్వార్ట్ గనులు వున్నాయనీ అన్నాడు.

కాకినాడ సముద్ర రేవులోని ఇనుక మేటలపై కార్మిక శక్తికి ప్రారంభించిన పరిశోధనలు కొనసాగుతున్నాయని. ఇక్కడ కొనసాగుతున్న కృషి పూలలోని కేంద్ర జల విద్యుత్ పరిశోధన కేంద్రం జరిపే పరిశోధన కార్యక్రమాలకు దోహదంచేస్తుందన్నారు.

ఈ సంవత్సరం పూర్వార్థంలో కాకినాడ రేవుద్వారా 2162287 టన్నుల మేరకు పనిచేశ్యాపారం కొనసాగిందనీ, ఇక్కడినుంచి 2094 టన్నుల మేరకు సరకులను ఓడలలో విదేశాలకు ఎగుమతి చేయడం జరిగిందనీ. ఈ విధంగా ఎగుమతి అయిన సరుకులలో 1969 లో ఉమ్మడి మొత్తం ఇనుము: 42171 టన్నుల దుక్క ఇనుము: (మగ. బరువు). 10124 టన్నుల పొగాకు 27 టన్నుల ఇంధ వస్తువులు వున్నాయి 4884 టన్నుల ఎరువులు దిగుమతి అయ్యాయని కిష్టప్ప సత్యానందం తెలియచేశారు గడచిన ఆరు నెలలలో సుమారు 12 కోట్ల 40 లక్షల రూపాయల వస్తువులు ఎగుమతి అయ్యాయన్నారు

1969 సెప్టెంబర్ నెలలోనే ఇంతవరకు జరిగిన దానికి అభివృద్ధిని దానివల్ల కలిగే ప్రయోజనాలను అయన వివరించాడు

హుజూరాబాద్ తాలూకాలో రోడ్లు

జిల్లాపరిషత్తుచే రు 190 వేలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి,

హుజూరాబాద్ నవంబరు 7— కరీంనగరం జిల్లా హుజూరాబాదు తాలూకాగ్రామ రోడ్లకు జిల్లా పరిషత్తు వారు మొత్తం రు. 1 90 000 లను మంజూరు చేశారు.

హుజూరాబాద్ నుంచి తుమ్మనపల్లి రోడ్డుకు రు. 40 వేలు ఏణవంక నుంచి మొలంగూరి రోడ్డుకు రు 48 వేలు. వచ్చూరు నుంచి మద్దికుంట రోడ్డుకు రు. 40 వేలు ఎలబాకనుంచి మద్దికుంట రోడ్డుకు అరెండ ముత్తకూరు నుంచి కటుకూరు రోడ్డుకు రు. 12 వేలను వారు మంజూరు చేశారు.

వేములవాడ సమితిలో రహదార్లు

రు. 43 వేల మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి,

వేములవాడ నవంబరు 7— కరీంనగరం జిల్లా వేములవాడ ఎంపిడియో సమితిలో 1969-70లో రు. 1 20 000లను రహదారి కాంక్రీట్ మంజూరైనవి వుండగా. 1970-71 సంవత్సరంలో రు. 43 వేలను కరీంపేట నుంచి ఉమ్మడి చెరువుకట్టకు సమితి వారు తీర్మానించారు.

పి. బ్యు డి రహదార్లకు మంచి సంబంధించి పరిశీలనలు నిర్మించుకోవలసిన పనులు. మానాలనే అనుమతులు, వారదవెళ్లికి మూసివేయు బ్రాంచ్‌కు రెండువేల ఆర్థిక సంవత్సరం పనులు

వేములవాడలోని మూసివేయ బ్రాంచ్ రు. 11 వేలను సమితి అధ్యక్షుడు [illegible] మొత్తం [illegible] అధ్యక్షులు [illegible] రోడు

ఇండియన్ సర్వీసులు

(1వ పేజీ తరువాయి)

రీ పోటీపరీక్షలకు ముందే శాస్త్రీయపద్ధతుల క్రింద ధృవీకరణ చేసిన నష్టపరిహారం పద్ధతులకు అగ్రనెస్సు అవకాశం కల్పిస్తున్నది

రీ పోటీ పైచేసిన ప్రతిఒక్క ఎస్టిటికు పేరుపేరుగా పట్టు పరిహారంపై తుదినిర్ణయం చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఏర్పడుతుంది. విషయం తెలివరకు ఎసేట్ దారులకు శాస్త్రీయ చెల్లింపులకు అవకాశం కల్పించారు ఏరికనుముందు విస్తరించిన బడిన మొత్తానికి మించని పద్ధతిలో అది నష్టపరిహారం చెల్లించడానికి కూడా అగ్రనెస్సు ప్రభుత్వానికి అధికారం కల్పిస్తున్నది.

సుదూర ప్రాంతాల రవాణా సర్వీసులు

అభ్యంతరం

బొంబాయి నవంబర్ 7— సుదూర ప్రాంతాల రవాణా సర్వీసులను తమ క్రింది అట్టే పెట్టకోవాలన్న రైల్వేల ప్రతిపాదనకు భారతీయ రోడ్డు రవాణా అభివృద్ధి సంస్థ తీవ్ర అభ్యంతరాన్ని తెలిపి జేసింది

సత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ టి. ఎస్. రాజే ఈ విషయం తెలియజేశారు

ప్రస్తుత పంచవర్ష ప్రణాళికా కాలంలో రోడ్డు అభివృద్ధికి అదనంగా వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాలని అయనకోరారు.

ఆ వత్రికా గోష్ఠిలో పాల్గొన్న స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. మసాని మాట్లాడుతూ. గత్యాదివిధ్యం పంపాడిందా లని రైల్వేలు ఆసక్తితో ఉన్నాయని చెప్పాడు.

బంగారం కంట్రోల్ చట్టంపై రిట్ పిటిషన్

సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ నవంబర్ 6—1968 బంగారం కంట్రోల్ చట్టంలోని 16 వ సెక్షన్‌ను సవాలుచేస్తూ దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు అనుమతించింది.

ఈ సెక్షన్ క్రింద పూనా సెంట్రల్ ఎక్సయిజ్ అసిస్టెంట్ కలెక్టర్ జారీచేసిన నోటీసును కొట్టివేయాలని పిటిషనర్ కోరారు

ఈ పిటిషను మీద జస్టిస్ వాంచూ తండ్ అంతిమా దాఖలుచేశారు

పంజాబ్ అధికార కాంగ్రెసులో ముసలం?

అకాలీదళ్‌తో కలిసి మిశ్రమ మంత్రివర్గం ఏర్పరచాలని కొందరు లెజిస్లేటర్ల ఆసక్తి

ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తామని ముగ్గురు సీనియర్ నాయకుల ప్రకటన

చండీఘర్, నవంబర్ 6 —

అకాలీదళ్‌తో కలసి మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే అవకాశాలు ఇప్పటికలిసిందని పంజాబ్ అధికార కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకుడు మేజర్ హరీందర్‌సింగ్ ప్రధాని ఇందిరకు విజ్ఞప్తి చేశారు

పటి ఉపయం పంజాబ్ శాసన సభ్యుల సమావేశం జరిగినట్లు. అకాలీదళ్‌తో కలసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న వాదన సభ్యులు ఏకాభిప్రాయానికి వచ్చిన సంగతి ప్రధాన మంత్రికి తెలియజేసే అధికారం తనకు ఇచ్చినట్లు మేజర్ సింగ్ విలేకరులకు చెప్పాడు

ప్రధానితో తన్నుడు జరిపినతరువాత అయన ఆలా అన్నాడు.

అకాలీదళ్‌తో "గౌరవప్రదమైన మిశ్రమ మంత్రివర్గాన్ని" అధికార కాంగ్రెసు ఏర్పాటు చేయాలని అయన విపరించాడు.

విలేకరులు ప్రధానమంత్రిని కలుసుకొనగా మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు సమస్యపై పంజాబ్ అధికార కాంగ్రెసు లెజిస్లేటర్ల అభిప్రాయాలను పరిశీలించగలనని హామీ ఇచ్చారు.

సీనియర్ నాయకుల వ్యతిరేకత

పంజాబ్ అకాలీదళ్‌తో కలిసి మిశ్రమ మంత్రివర్గం ఏర్పరచాలన్న శాసనసభ్యుల వాయకుడు శ్రీ మేజర్ హరీందర్ సింగ్ కోర్కెను పంజాబ్ కొత్తకాంగ్రెసులోని కొందరు సీనియర్ నాయకులు వెంట వ్యతిరేకించారు.

సీనియర్ నాయకులు శ్రీయుతులు బ్రిజ్ లాల్, యాస్ వృద్ధిసింగ్ అకాలీదళ్ ఎత్రికలవారితో మాట్లాడుతూ హరీందర్‌సింగ్ వర్గం ప్రయత్నాలను తామ కాయత్తులా ప్రతిఘటిస్తామని చెప్పారు

ఈ ముగ్గురు మాజీ మంత్రులు కూడా. అయితే వీరిలో ఎవరూ ఇప్పుడు శాసన సభ్యులు కారు.

హర్యానా జనసంఘ్ ఎం. ఎల్. ఎ. కొత్త కాంగ్రెస్‌లో చేరిక

చండీఘర్, నవంబర్ 6— హర్యానా శాసనసభ్యుడు శ్రీ సంతోష్ దాస్ బ్రాత్ తాను కొత్త కాంగ్రెస్‌లో చేరుతున్నానని నేడు ప్రకటించారు.

శ్రీ బ్రాత్ ఒక ఎకరువచేస్తూ. శ్రీ బన్సీలాల్ నాయకత్వాన హర్యానా బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించినందని అన్నారు.

శ్రీ తిమ్మారెడ్డి విమర్శ

(1వ పేజీ తరువాయి)

"అదరణాత్మకంకాని మా సంస్కరణలుగా చెప్పబడుతున్నవాటిని ప్రతిఘటించినందుకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిని అభినందిస్తున్నాను"అని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

తొలుత పంపం అధ్యక్షుడు శ్రీ బి కిమిలాల్ ప్యాగం చదువుతూ. చెరకు ఉత్పత్తిదారులకు సహాయం చేయడానికి ఉత్సాహం చూపించిన ప్రభుత్వ విధానం వల్ల చిన్నచిన్నకమతాల ఉత్పత్తిదారులకు. అందుకోసారి ఉత్పత్తి దారులకు నష్టం కలిగించిందని, కమక పరిస్థితిని పునరాలోచించవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

బస్సులను తూడడానికి ఆటోమాటిక్ పరికరం ధర 80 వేల రూపాయలు తనుక దానివే ఉపయోగించుకోవాలని పబ్బుపట్టవలదని అయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బండసారి సందర్భాన మిల్లులకు సంబంధించిన వివిధ సమస్యలపై ఈనమావేశంలో చర్చిస్తారు రెండు రోజులపాటు ఈ సమావేశం జరుగుతుంది.

రాష్ట్రంలో బండసారి పరిశ్రమ పరిస్థితులను వివరిస్తూ పంపం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. ఎం రాజా నివేదికను సమర్పించారు.

ఆహారధాన్యాల కేంద్ర కొనుగోలు సంస్థ ఎఫ్.సి.ఐ విమర్శిస్తూ. నవంబర్‌లోనే ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి అందినా కొనుగోలును ఏప్రిల్, మే రెండు వాయిదా వేయడాన్ని గర్హించారు.

గిడ్డంగులను కిరాయి, అనుబంధపు అద్దెలు పెట్టుబడిపై వడ్డీలు మన్నుగు బాటుపై వ్యయం చేయకుండా, పరికరాలలో తడుగులు రాకుండా వుండడానికి ఆ సంస్థ తీరులో వ్యవహరిస్తున్నదని శ్రీ తిమ్మారెడ్డి ఆరోపించారు.

కేంద్ర ఆహార సంస్థ కూడా తమవలె వ్యాపారం చేస్తున్న ప్రభుత్వ సంస్థ అని తనకు లాభం వచ్చినాసరే ఒక విధంగాను, నష్టంవచ్చిన ప్రాంతంలో మరొక విధంగాను కొన అన్ని ప్రాంతాలకు ఒకే విధానాన్ని అనుసరించాలని వారు ఆ విషయంలో కోరారు.

విధానంలో మార్పులను ప్రవేశపెట్టదలచినట్లయితే తగినంత ముందుగానే వ్యాపారంలో ఇతర భాగస్వాములకు తెలియజేయాలనీ, ఏ మార్పులయినా క్రమేణా జరగాలనీ వుండాలని కూడా వారు పేర్కొన్నారు.

మిల్లర్లకు ఉత్పత్తి ధరలకు సమంగ కలిగించే విధంగా వియమ నిబంధనలను వ్యాఖ్యానాలు చేయవలదని విజ్ఞప్తి చేశారు.

వత్రికా ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న ప్రముఖులలో పంపు కార్యదర్శి శ్రీ అటూరి పెంకట్రామయ్య, విజయవాడ మిల్లు యజమానుల సంఘం అధ్యక్షులు శ్రీ కె. వి. నరసింహమూర్తి ప్రభృతులు తలరు.

నాటకరంగం ద్వారా సమాజోద్ధరణ

శ్రీ అనగాని భగవంతరావు సూచన

హైదరాబాద్, నవంబర్ 7— నాటకరంగంద్వారా సమాజోద్ధరణకు కృషిచేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు ఆంధ్రప్రదేశ్ యువ నాటకసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు

సమాజంలో ఆరోగ్యకరమైన మార్పులను సాధించడానికి వీలైన ప్రయోజనకరమైన పాటలను ప్రచారించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారని శ్రీ జి. సి. వెంకన్న పేర్కొన్నారు

అంతకుముందు సంఘం అధ్యక్షుడు శ్రీ డి కె రావు సంఘం లక్ష్యాలను గురించి వివరించారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను కమ్యూనిటీ హాలుల నిర్మాణం జరపాలని ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం అధ్యక్షుడు కొర్రపాటి శ్రీ పి. గోవిందు రెడ్డి సూచించారు

శ్రీ ఎం పి. రంగనాయకులు, శ్రీ చంద్రశేఖర్ ప్రభృతులుకూడా సభలో ప్రసంగించారు

అనంతరం రాయలసీమ మండలం నాట్య సంఘం రిజర్వేషన్ శ్రీకృష్ణ రాయబారం నాటకాన్ని ప్రదర్శించారు

శ్రీ ఎన్. వి రమణరావు వందన సమర్పణ చేశారు.

శ్రీకాకుళం జిల్లా గ్రామంలో నలుగురు నక్సలైట్స్ అరెస్ట్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, నవంబర్ 7— శ్రీకాకుళం జిల్లా గుమ్మడి గ్రామంలో నలుగురు నక్సలైట్స్ గత రాత్రి పోలీసులు అరెస్టయారు.

